VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 22-06-2023 సంపుటి : 04 సంచిక : 257 పేజీలు : 8 వెల : రూ 3-00

## 175కి 175 సీట్లు కచ్చితంగా గెలవాలి: సీఎం జగన్



గుంటూరు: గడప గడపకు మన ప్రభుత్వంపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, కో-ఆర్డినేటర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. జగనన్న సురక్ష తర్వాత మరో కార్యక్రమం ఉంటుందన్నారు."గడప గడపకు కార్యక్రమం అత్యంత కీలకం. ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. చాలా ఉపయోగపడే కార్యక్రమం. వచ్చే 9 నెలలు అత్యంత కీలకం. 175కి 175 సీట్లు కచ్చితంగా గెలవాలి. పనితీరు బాగుంటే ఎమ్మెల్యేలను కొనసాగిస్తాం. కొన్ని కోట్ల మంది మనపై ఆధారపడి ఉన్నారు. కోట్ల మంది పేదలకు మంచి జరుగుతోంది" అని సీఎం అన్నారు."కొంతమంది ఎమ్మెల్యేల పనితీరు బాగోలేకపోతే కొనసాగించడం వల్ల వారికీ నష్టం, పార్టీకి నష్టం. సర్వే చేసినప్పుడు మీమీ గ్రాఫ్‌లు బలంగా ఉండాలి. దీని కోసం గడపగడపకు కార్యక్రమం ఉపయోగపడుతుంది. ప్రజలకు చేరువగా ఉండేందుకు చాలా ఉపయోగపడుతుంది. దీనివల్ల మీ గ్రాఫ్ పెరుగుతుంది. పార్టీకి మేలు జరుగుతుంది. అలా జరగకపోతే మార్చక తప్పని పరిస్థితి వస్తుంది" అని సీఎం జగన్ స్పష్టం చేశారు.

## నేను మోడీ అభిమానిని..భారత్ లో మా వ్యాపారం విస్తరిస్తాం

### ఎలన్ మస్క్



న్యూయార్క్, జూన్ 21, (న్యూస్ పల్స్)ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో తొలిరోజే ఓ అద్భుతమైన మీటింగ్ జరిగింది. టెస్లా, స్పేస్ ఎక్స్, ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. భారత్ లో పెట్టుబడులు, టెక్నాలజీ విషయంలో సహాయం తదితర అంశాలపై ఇద్దరి మధ్య జరిగింది. టెస్లా వ్యవస్థాపకుడు, సీఈఓ ఎలన్ మస్క్ బుధవారం) ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు, ఈ సందర్భంగా ఆయన భారత ప్రధాని నరేంద్ర మోడీని ప్రశంసించారు. న్యూయార్క్‌లో ప్రధాని మోడీతో సమావేశం అనంతరం ఎలన్ మస్క్ మీడియాతో మాట్లాడుతూ భారత ప్రధానికి దేశాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి టెస్లాను రమ్మని ఆహ్వానించారని అన్నారు.మోదీతో మీటింగ్ తర్వాత మాట్లాడిన ఎలన్ మస్క్...తాను మోదీకి అభిమానినని చెప్పారు. ప్రధాని మోదీతో సమావేశం చాలా ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగిందన్న మస్క్..త్వరలో భారత్ పర్యటనను రానున్నట్లు ప్రకటించారు. స్టార్ లింక్ ఇంటర్నెట్ ను ఇండియాకు తీసుకురావటం ద్వారా మారుమూల పల్లె ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలను అందించేందుకు అవకాశంపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు మస్క్ తెలిపారు.ప్రపంచంలోనే అతి పెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్, ఆ దేశంలో చాలా అవకాశాలు ఉన్నాయి. దేశం పట్ల ప్రధాని మోదీకి కూడా చాలా శ్రద్ధ ఉంది. అందుకే భారత్ రావాలని ఆయన ఒత్తిడి చేస్తున్నారు. అందుకే భవిష్యత్ ఇండియాను తలుచుకుంటే చాలా ఆనందంగా ఉంది. చాలా సంవత్సరాల క్రితం మోదీ తమ ఫ్రెమాంట్ కర్మాగారాన్ని సందర్శించారని 2015 నాటి విషయాన్ని గుర్తు చేశారు మస్క్.ఎలన్ మస్క్ మాట్లాడుతూ మోదీ నిజంగా దేశం కోసం మంచి పనులు చేయాలనుకుంటున్నారని నేను చెప్పగలను. కొత్త కంపెనీలను ఓపెన్ మైండ్‌తో ఆహ్వానించి వారికి అండగా నిలవాలనుకుంటున్నారు. భారత్‌కు ప్రయోజనం కలిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ట్విటర్ విషయంపై కూడా మస్క్ మాట్లాడారు. "స్థానిక ప్రభుత్వ నియమాలకు కట్టుబడి ఉండటం తప్ప ట్విట్టర్‌కు వేరే మార్గం లేదు. మేము ఆయా ప్రభుత్వ చట్టాలను పాటించకపోతే, సంస్థను మూసివేయాల్సి ఉంటుంది. కాబట్టి మనం చేయగలిగినది ఉత్తమమైంది. ఏ దేశంలోనైనా చట్టానికి అనుగుణంగా పనిచేయడం, అంతకు మించి చేయడం అసాధ్యం. చట్టం ప్రకారం సాధ్యమయ్యే వాక్‌స్వేచ్ఛను అందించడానికి మేము మా వంతు కృషి చేస్తాం" అన్నారు. ఎలాన్ మాస్క్ మాట్లాడుతూ, "నేను వచ్చే ఏడాది భారత్‌లో సందర్శించాలని ప్లాన్ చేస్తున్నాను. టెస్లా భారతదేశంలోకి ప్రవేశించబోతుందని విశ్వసిస్తున్నాను. మద్దతు ఇచ్చినందుకు మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో భారతదేశంలో గణనీయమైన పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది."ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త నీల్ డిగ్రాస్ టైసన్ ఏమన్నారంటే..ప్రధాని మోడీతో భేటీ అనంతరం.. ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త నీల్ డిగ్రాస్ టైసన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రధాని మోదీకి ఆకాశమే హద్దు కాదు.. శాస్త్రోక్తంగా ఆలోచించే లీడర్‌తో భేటీ అవ్వడం నాకు చాలా ఆనందంగా ఉంది.. చాలా మంది ప్రపంచ నాయకులకు ప్రాధాన్యతలు అసమతుల్యత కావచ్చు, కానీ ప్రధాని మోడీ పరిష్కారాలతో సహా అనేక విషయాలపై శ్రద్ధ వహిస్తారు.. భారతదేశం సాధించగలిగే శక్తికి పరిమితి లేదని చెప్పినప్పుడు నేను ఒంటరిగా లేను అనిపించింది" అని పేర్కొన్నారు.వ్యాపారవేత్త రే డాలియో..ప్రఖ్యాత పెట్టుబడిదారుడు, విశ్లేషకుడు రే డాలియో ప్రధానమంత్రిని కలిసిన తర్వాత సంతోషం వ్యక్తంచేశారు. "ప్రధాని నరేంద్ర మోడీ అన్ని విషయాలపై సమగ్రంగా మాట్లాడుతారు.. భారతదేశ సమయం వచ్చినప్పుడు వెంటనే చెబుతారు.. భారతదేశం సంభావ్యత అపారమైనది.. మీరు ఇప్పుడు రూపాంతరం చెందగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న సంస్కర్తను కలిగి ఉన్నారు.. భారతదేశ సమయం వచ్చింది.. ప్రధాని మోడీ చాలా అవకాశాలను సృష్టించే తరుణంలో ఉన్నారు" అని పేర్కొన్నారు.పాల్ రోమర్ ఏమన్నారంటే..నోబెల్ బహుమతి గ్రహీత పాల్ రోమర్ ప్రధానిని కలిసిన తర్వాత కీలక వ్యాఖ్యలు చేశారు. నేను ఏదైనా నేర్చుకున్నప్పుడు.. "భారతదేశం ఏమి చేస్తుందో దాని ద్వారా నేర్చుకోగలుతాను.. ఆధార్ వంటి ప్రోగ్రామ్‌ల ద్వారా భారతదేశం ప్రామాణీకరణ ముందు ప్రపంచానికి మార్గాన్ని చూపుతుంది. ఖఓ దానిని చాలా బాగా వ్యక్తీకరించారు. ఆ పట్టణీకరణ సమస్య కాదు. ఇది ఒక అవకాశం. నేను దీనిని నినాదంగా తీసుకుంటాను." అని తెలిపారు

## విద్యుత్ వెలుగులు.. ఉత్పత్తిలో ఏపీ జెన్‌కో రికార్డు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పాదక సంస్థ (ఏపీ జెన్‌కో) విద్యుత్ ఉత్పత్తిలో రికార్డులు నమోదు చేస్తోంది. మే నెలలో గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఏపీ జెన్‌కో 12 శాతం అధికంగా విద్యుత్ సరఫరా చేసింది.రాష్ట్ర విద్యుత్ డిమాండులో ఏపీ జెన్‌కో గత ఏడాది మే నెల 33.45 శాతం సమకూర్చగా ఈ ఏడాది అదే నెలలో అంచనాలకు మించి 45.38 శాతం గ్రిడ్‌కు అందించడం గమనార్హం. గత ఏడాది మేనెలలో రాష్ట్ర గ్రిడ్ విద్యుత్ డిమాండు 5947.39 మిలియన్ యూనిట్లు కాగా ఏపీ జెన్‌కో 1989.37 మిలియన్ యూనిట్లు సమకూర్చింది. ఈ ఏడాది మే నెలలో రికార్డు స్థాయిలో రాష్ట్ర విద్యుత్ డిమాండు 6430.72 మిలియన్ యూనిట్లకు పెరగ్గా ఏపీ జెన్‌కో 2917.99 మిలియన్ యూనిట్లను రాష్ట్ర అవసరాల కోసం గ్రిడ్‌కు అందించిది.ఏపీ జెన్‌కో రాష్ట్ర అవసరాల కోసం రాష్ట్ర గ్రిడ్‌కు గత సంవత్సరం మేనెలలో సరఫరా చేసిన విద్యుత్ కంటే ఈ సంవత్సరం మేనెలలో 989.37 మిలియన్ యూనిట్లు అధికంగా సరఫరా చేయడం విశేషం. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంత అధికంగా విద్యుత్ వినియోగం పెరిగిన సమయంలో సైతం ఏపీ జెన్‌కో సగటున 45 శాతం పైగా సమకూర్చుతుండటం విశేషం.జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి పెంచడంవల్ల ఆ మేరకు విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) ప్రయివేటు ఉత్పత్తి సంస్థలు, ఇతర రాష్ట్రాల నుంచి అధిక ధరకు కొనుగోలు చేయాల్సిన భారం తగ్గినట్లే. ఈ మేరకు విద్యుత్ వినియోగదారులపై సర్దుబాటు ఛార్జీల పెంపు భారం తప్పింది. ఇది వినియోగదారులకు ఉపశమనం కలిగించే అంశం. గత వేసవి సీజన్లలో లాగే ఈ ఏడాది మేలో కూడా డిమాండు సాధారణంగా ఉండి ఉంటే ఏపీ జెన్‌కో విద్యుత్ సరఫరా వాటా 50 శాతం దాటి ఉండేదని గణాంకాలను బట్టి తేటతెల్లమవుతోంది.నాగార్జున సాగర్ కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రం నలభై ఏళ్లలో ఈ ఏడాది మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 287.213 మిలియన్ యూనిట్ల అత్యధిక విద్యుత్ ఉత్పత్తి చేసింది. ప్రాజెక్టు నలభై ఏళ్ల చరిత్రలో ఇదే అత్యధికం కావడం విశేషం. ప్లాంట్లలో ఉద్యోగులు అంకిత భావంతో కృషి చేయడం, ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు చక్కటి మార్గదర్శకంతో ప్రోత్సహించడంవల్లే ఏపీ జెన్‌కో విద్యుదుత్పత్తి పెరిగిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్‌ఎఫ్) పెరగడానికి పాటుపడినందుకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఏపీ జెన్‌కో ఛైర్మన్ కె. విజయానంద్, మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు ఉద్యోగులను అభినందించారు.డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం (డాక్టర్ ఎన్‌టీటీపీఎస్) లో ఇటీవల ?ప్రయోగాత్మకంగా ఉత్పత్తి ప్రారంభించి గ్రిడ్‌కు అనుసంధానం చేసిన 800 మెగావాట్ల ఎనిమిదో యూనిట్ వాణిజ్య ఉత్పత్తి (సీఓడీ)కి వచ్చే నెల శ్రీకారం చుడతామని ఎండీ ఉద్యోగులకు తెలిపారు. దీంతో ఏపీ జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల సామర్థం 5810 మెగావాట్ల నుంచి 6610 మెగావాట్లకు పెరుగుతుంది. ఏపీ జెన్‌కో (థర్మల్, హైడల్, సోలార్ కలిపి) మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 8789.026 మెగావాట్లకు పెరగనుంది.

**ఉత్పత్తి సామర్థ్యం పెంపునకు ప్రణాళిక : ఎండీ చక్రధర్ బాబు**

విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.



విజయానంద్ మార్గదర్శకత్వంలో ఇంధన, అటవీ పర్యావరణ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంపూర్ణ సహాయ, సహకారాలతో ఏపీ జెన్‌కో విద్యుదుత్పత్తి సామర్థ్యం మరింతగా పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల విద్యుత్ డిమాండు పెరుగుతోంది.ఏ రంగం ప్రగతికైనా విద్యుత్ కీలకం. ప్రతి యేటా విద్యుత్ డిమాండు 8 శాతం పెరుగు తోంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర విద్యుత్ డిమాండులో అత్యధిక భాగం సాధ్యమైనంత మేరకు పూర్తి స్థాయిలో ఏపీ జెన్‌కో ద్వారా సమకూర్చేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మార్గదర్శకం చేశారు.వారి మార్గదర్శకం మేరకు 5000 మెగావాట్ల సామర్థ్యంగల పంప్డ్ స్టోరేజి ప్లాంట్ల (పీఎస్పీ) ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాం. పీక్ డిమాండు సమయంలో ఉత్పత్తి పెంచడానికి, సంప్రదా యేతర ఇంధన ఉత్పత్తి హఠాత్తుగా పడిపో యినప్పుడు గ్రిడ్‌కు సరఫరా చేసేందుకు పీఎస్పీలు చాలా ఉపయోగపడతాయి. పీక్ డిమాండు సమయంలో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయాల్సిన భారం కూడా వీటివల్ల తప్పుతుంది.ఈ ఆలోచన తోనే అప్పర్ సీలేరులో 1350 మెగావాట్ల పీఎస్పీ నిర్మించాలని ఇప్పటికే కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) నుంచి అనుమతి తీసుకున్నాం. దీని నిర్మాణానికి టెండరు డాక్యుమెంటును జ్యుడీషియల్ ప్రివ్యూ కమిటీ ఆమోదించింది. రూ. 11,154 కోట్ల అంచ నా వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలవనున్నాం.

## ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా అత్యంత కీలకం: గవర్నర్ నజీర్

విజయవాడ: దేశవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇక, ఏపీలో



కూడా యోగా డే వేడుకలు కొనసాగుతున్నాయి.కాగా, రాజ్‌భవన్‌లో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్‌లో అధికారులతో కలిసి గవర్నర్ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు స్పెషల్ సీఎస్ అనిల్ కుమార్ సింఘల్ యోగాసనాలు వేశారు. అనంతరం, గవర్నర్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా అత్యంత కీలకం. యోగా ప్రక్రియ ద్వారా మానసిన ప్రశాంతత చేకూరుతుంది. యోగా ద్వారా ఒత్తిడిని అధిగమించడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా అంతర్గత శక్తి, మానసిక ప్రశాంతత, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. యోగాతో అన్ని వయసుల వారికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.

## ఏపీ మోడల్ స్కూళ్లలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

అమరావతి: ఏపీలో మోడల్ స్కూళ్ల( లో ఆరో తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. 2023-24 విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి(ఆంగ్ల మాధ్యమం)లో



ప్రవేశాల కోసం జూన్ 11న పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా అధికారులు ఈ పరీక్ష ఫలితాలను ప్రకటించారు. ఈ పరీక్షలో విద్యార్థుల మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పరిగణనలోకి తీసుకొని సీట్లు కేటాయిస్తారు.ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

## లబ్ధిదారులు గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి...

ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్21 విభారె న్యూస్:- లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలాలలో గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ భాస్కర్ నాయుడు అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ లతో కలిసి బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గృహ నిర్మాణాలు చేసుకోవడానికి ఆర్థిక ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు సచివాలయంలో ఒక్కొక్క లబ్ధిదారునికి 20వేల రూపాయల చొప్పున అడ్వాన్స్ కింద అందజేయాలన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ కాలనీ ప్రగతి క్రింద జిల్లాకు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద 43,550 గృహాలు మంజూరు అయ్యాయని అందులో 14,050 గృహ నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. 23 వేల గృహ నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయన్నారు. 1395 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ మాధవరావు, డి ఈ నాగరాజు,హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, ఈఓఆర్డి తాహిర్ హుస్సేన్, వర్క్ ఇన్స్పెక్టర్ హరి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# సంపాదకీయం

గురువారం 22-06-2023

## ఫ్రీ బీలనే నమ్ముకున్న పార్టీలు

దశాబ్ధాలుగా దేశంలో కొనసాగుతున్న ఎన్నికల తంతులో ప్రతీ ఏడాది కొత్త మార్పులు వస్తూనే వున్నాయి. గతంలో ఎన్నికల హామీలు అభివృద్ధి ఆధారంగా వుండేవి. 80వ దశకం నుంచి ఎన్నికల హామీల్లో అభివృద్ధి అంశాలు తగ్గుతూ.. సంక్షేమ పథకాలకు సంబంధించిన అంశాలు పెరుగుతూ వస్తున్నాయి. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత అన్ని రాజకీయ పక్షాలు ఉచిత హామీలే ఇక తమకు ఎన్నికల్లో విజయతీరాలకు చేరుస్తాయన్న నమ్మకాన్ని వచ్చేశారు. ముఖ్యంగా తెలంగాణ, ఏపీలలోని రాజకీయ పార్టీల్లో ఈ ధోరణి అమాంతం పెరిగిపోయింది. కర్నాటక ఫలితాలు వచ్చిన కొన్ని రోజులకే రాజమండ్రి వేదికగా జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో 6 ఎన్నికల హామీలను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఎన్నికలకు ఏడాది ముందుగానే ప్రజల ముందు కీలక తాయిలాలను వుంచారు. దాంతో ఏపీలో హామీల పర్వం ముందే వచ్చేసినట్లయ్యింది. ఎన్నికలకు ఇంకా పది నెలల గడువుండగానే ప్రధాన పార్టీలు ప్రజల్ని మచ్చిక చేసుకునేందుకు యత్నాలు మొదలుపెట్టాయి. ఈ విషయంలో విపక్ష టీడీపీ కాస్త దూకుడును ప్రదర్శిస్తుందనే చెప్పాలి. మే నెలాఖరులో జరిగిన మహానాడులోనే ఏపీ వచ్చే ఎన్నికల్లో ఇవ్వబోతున్న హామీలను దాదాపు వెల్లడించేసింది. తాజాగా పూర్తి స్థాయి మేనిఫెస్టోను ఎన్నికలకు ఆరు నెలల ముందుగానే అంటే వచ్చే దసరా నాడే విడుదల చేయాలని భావిస్తున్నట్లు ప్రకటించింది. ఇంకోవైపు వారాహి విజయ యాత్ర ప్రారంభించిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్.. సైతం హామీల పర్వాన్ని ప్రారంభించారు. ఇక మరో ప్రతిపక్షం బీజేపీ మాత్రం కేంద్ర ప్రభుత్వం ద్వారా పని చక్క బెట్టుకొస్తోంది. ఏపీకి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను క్రమంగా విడుదల చేయడం మొదలైంది. ఇక అధికార వైసీపీ గత ఎన్నికల హామీలను పూర్తి చేస్తున్నామంటూ ప్రచారం ప్రారంభించింది. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన సినీ దిగ్గజం ఎన్టీఆర్.. రెండురూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రకటించి అప్పట్లో సంచలనం సృష్టించారు. ఆ తర్వాత కిలో బియ్యం ధర ఒక రూపాయకి తగ్గిపోయినా ఎన్టీఆర్ ప్రకటించిన రెండ్రూపాయలకు కిలో బియ్యం అనే పదబంధాన్ని కొట్టలేకపోయింది. ఆ క్రెడిట్ కచ్చితంగా స్వర్గీయ ఎన్టీఆర్‌దేనని చెప్పాలి. ఆ తర్వాత మద్య నిషేధం వంటి హామీలతో ఆయనే మరోసారి చరిత్ర సృష్టించారు. అయితే, ఈ హామీలు ఆ తర్వాత కాలంలో కొత్త పుంతలు తొక్కడం మొదలైంది. 2004 ఎన్నికలకు ముందు ఆనాటి విపక్ష నాయకుడు డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ హామీతో జనం మనసులను చురగొన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ హామీ ఆనాడు పెద్ద సంచలనం. ఈ హామీ వైఎస్ఆర్‌ను రైతు బాంధవుడిగా మార్చిందనే చెప్పాలి. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఉచిత హామీలను చూస్తూనే వున్నా.. గత అయిదారేళ్ళుగా ఉచితాల ప్రభావం ఎన్నికల్లో విపరీతంగా పెరిగిపోయింది. డైరెక్ట్ నగదు పంపిణీ పథకాలు మొదలయ్యాయి. నిజానికి సంక్షేమ పథకాలంటేనే ఖజానాలకు భారం. కానీ ఆ భారాన్ని ప్రజల సెంటిమెంట్లతో ముడిపెట్టిన రాజకీయ పార్టీలు ఆర్థిక పరిస్థితిని దాచిపెట్టి మరీ ఉచిత హామీలను గుప్పించడం షురూ చేశాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి (నేడు భారత రాష్ట్ర సమితి) రైతు బంధు పేరిట రాష్ట్రంలో వ్యవసాయ భూములున్న వారికి వ్యవసాయ పెట్టుబడి కింద నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ పథకాన్ని ప్రారంభించింది. దీన్నే పోలిన పథకాన్ని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కూడా అమలు చేస్తున్నా ఈ తరహా పథకానికి ఆద్యునిగా తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు క్రెడిట్ కొట్టేశారు. తాజాగా ఈ రైతు బంధు పథకం కింద ఎకరాకు ఇస్తున్న నగదు మొత్తాన్ని పెంచే యోచనలో కేసీఆర్ వున్నట్లు సమాచారం. ఉచిత హామీలతో ప్రజాభిమానాన్ని చూరగొనొచ్చు గాక.. ఆర్థిక పరిస్థితిని మాత్రం చక్కదిద్దలేరన్నది నిష్టుర సత్యం. అయితే, ఇపుడు రాజకీయ పార్టీలన్నీ కాస్త అటు ఇటుగా ఉచిత హామీలనే ప్రధాన అస్త్రాలుగా ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. మొన్నటికి మొన్న జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంలో ఉచిత హామీలే కీలక పాత్ర వహించాయి. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆడవారికి, వృద్ధులకు, నిరుద్యోగులకు ఏదో ఒక పేరిట నగదు బదిలీ వంటి పథకాలను కర్నాటకలో కాంగ్రెస్ విచ్చలవిడిగా ప్రకటించింది. దాంతో కన్నడిగులు ఆ పార్టీకి అనూహ్య విజయం కట్టబెట్టారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ నాయకులిపుడు ఉచిత హామీలను ఎలా అమలు చేయాలా? అసలే అంతంత మాత్రంగా వున్న ఆర్థిక పరిస్థితి మరింత దెబ్బతినకుండా ఎలా జాగ్రత్త పడాలా అని తలలు పట్టుకుంటున్నారు. ప్రతీ ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీ విద్యుత్ రంగాన్ని పూర్తిగా నష్టాల పాలు చేసే ప్రమాదం వుండడంతో 200 యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగించే వారే లక్ష్యంగా యూనిట్ ధరను అమాంతం పెంచేసింది సిద్ధరామయ్య ప్రభుత్వం. ఎన్నికలకు ఇంకా పదినెలలే సమయం. సరిగ్గా చెప్పాలంటే.. ప్రిపరేషన్‌కు ఆర్నెళ్లకు మించి గడువు లేదు. దీంతో అన్ని పార్టీలు తమ గేమ్ ప్లాన్‌ను మొదలు పెట్టేశాయి. ఇప్పటికే మహానాడు వేదికగా మేనిఫెస్టోలో సగం హామీలను బయటపెట్టిన తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు.. ఇంకొన్ని పథకాలకు సంబంధించిన ప్రకటనలను త్వరలోనే చేయబోతున్నారు. అధికారమే లక్ష్యంగా ఈ హామీల వర్షం ఉండబోతోందనేది సుస్పష్టంగా కనిపిస్తోంది. ఓవైపు నారా లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజల్లో ఉండగానే? మరోవైపు చంద్రబాబు జిల్లాల పర్యటనల్లో ప్రజల మధ్య ఉంటున్నారు. అయితే టీడీపీ ఇప్పటికే తమ మేనిఫెస్టోలో కొంత భాగాన్ని రివీల్ చేసింది. రాజమండ్రి మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించినవి ఆరు హామీలు. కానీ, ఆ 6 హామీలు పొలిటికల్‌గా బాగానే పేలాయి. మహిళలు, రైతులు, యువత? ఈ మూడు వర్గాలే టార్గెట్‌గా అట్రాక్టివ్ స్కీమ్స్‌ను ప్రకటించారు చంద్రబాబు. టీడీపీ అధికారంలోకి వస్తే ఏమేం చేస్తోందో క్లియర్ కట్‌గా చెప్పారు. గందరగోళం లేకుండా ఆకట్టుకునే పథకాలతో నాడు మినీ మేనిఫెస్టో అనౌన్స్ చేశారు. ఇప్పుడు రెండో మేనిఫెస్టో వచ్చే దసరా రోజు ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు చంద్రబాబు. మొదటి మేనిఫెస్టోపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని నిర్ణయించింది టీడీపీ.

# సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఇన్ పేషెంట్స్ సంఖ్యను పెంచండి

---వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్




నంద్యాల మా ప్రతినిధి జూన్ 21 విభారె న్యూస్ :-సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఇన్ పేషెంట్స్ సంఖ్యను పెంచి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఇన్ పేషెంట్స్ సంఖ్యను పెంచడంతోపాటు డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణుల ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. రక్తహీనత తక్కువగా ఉన్న హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి క్రమ పద్ధతిలో ఐరన్ ఫోలిక్ మాత్రలు పంపిణీ చేయడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంబంధిత గర్భిణీ స్త్రీల ప్రాంతాలలో పర్యటించి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో డా. వెంకటరమణ కలెక్టర్ ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య గుర్తింపు కార్డుల జనరేషన్ ను వేగవంతం చేసి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వోను ఆదేశించారు. వెలుగోడు, ఆత్మకూరు పట్టణాలలో కొత్తగా నిర్మించిన ఆసుపత్రులలో విద్యుద్దీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ఎస్ జఫ్రూల్లను కలెక్టర్ ఆదేశించారు. వైద్యాధికారులందరూ ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా వేస్తూ పని వేళల్లో రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలకు, గర్భిణీలకు ఐరన్ పోలిక్ టాబ్లెట్లు ఇవ్వడంతో పాటు విటమిన్-ఎ ద్రావకాన్ని క్రమం తప్పకుండా వేయించాలన్నారు. ఈ సమావేశంలో అన్ని ఆరోగ్య కేంద్రాల మెడికల్ అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

రిజర్వ్ డ్ స్థానాల్లో బలపడేలా వ్యూహం

ఎస్సీ, ఎస్టీ స్థానాలపై కాంగ్రెస్, బిజెపిల గురి

హైదరాబాద్,జూన్21: కాంగ్రెస్, బిజెపిలు ఇప్పుడు ఒకే ఎజెండాతో పనిచేస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలవడమెలా అన్నదే వారి లక్ష్యంగా ఉంది. అందుకే రిజర్వుడు స్థానాలపై గురిపెట్టారు. ఎస్సీ,ఎస్టీ నియోజకవర్గాల్లో వారి ప్రాబల్యం చాటుకోవాలని చూస్తున్నారు. ఆయా నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే బిజెపి దీనిపై గట్టిగానే కృషి చేస్తోంది. కాంగ్రెస్ కూడా ఈ స్థానాలపైనే పట్టు కోసం పనిచేస్తోంది. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో తాము బలహీనట్లు గుర్తించారు. అందుకే బలపడాలని చూస్తున్నారు. తిరిగి ఆయా నియోజకవర్గాల్లో బలపడాలని ఆరాటపడుతున్నారు. గతంలో పంజాబ్‌లో అమలు చేసిన విధానం సత్ఫలితాలను ఇచ్చిందని, అదే విధానాన్ని తెలంగాణలో అమలు చేయాలని కాంగ్రెస్ ఆరాటపడుతోంది. 'రిజర్వ్ డ్ నియోజకవర్గాల్లో లీడర్ షిప్ డెవలప్ మెంట్ మిషన్' పేరుతో గతంలో కాంగ్రెస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. తిరిగి ఇప్పుడు దానినిపునరుద్దరించుకుని ముందుకు సాగాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ నియోజకవర్గాల్లో లీడర్ షిప్ డెవలప్ మెంట్ ద్వారా పార్టీని మరింత పటిష్ఠ పరిచేందుకు రెండు పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి. దేశంలో బీజేపీ ప్రభుత్వం దళితుల హక్కులను కాలరాస్తోందని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రాష్ట్రపతి అభ్యర్థిగా దళితుడిని గెలపించినా వారిపై దాడులు ఆగడం లేదని వాదిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజనులకు తీరని అన్యాయం చేశారని రేవంత్ ఆరోపించారు. దళితులకు మూడెకరాల వాగ్దానం ఏమైంది? అని నిలదీశారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కేసీఆర్ రిజర్వేషన్ల పేరుతో మరోసారి ప్రజలను వంచిస్తున్నారని అన్నారు. దళితబంధు వంచన పథకమే తప్ప వారిని ఉద్దరించేది కాదని వాదిస్తున్నారు. మొదటి సంతకంతోనే రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఏం చేస్తోందని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు రాజ్యాంగ హక్కు అని అన్నారు. దీనికి ఏ కమిటీ, ఏ నివేదిక అవసరం లేదన్నారు. ఎనిమిదేళ్లు గా గిరిజనులు లక్షలాది అవకాశాలు కోల్పోయారని, ఇందుకు కేసీఆరే కారణమని రేవంత్ విరుచుకుపడ్డారు. తెలంగాణ లోని అన్ని జిల్లాల నుంచి రిజర్వ్ డ్ నియోజకవర్గాలకు చెందిన నాయకులు వారి ప్రాంతాలలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. రిజర్వుడ్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బలహీన పడిందని ఏఐసీసీ ఎస్సీ సెల్ కూడా గుర్తించింది. ఉన్న 31 రిజర్వుడ్ స్థానాల్లో కాంగ్రెస్ కేవలం 6 స్థానాల్లో మాత్రమే గెలిచింది. ప్రతీ రిజర్వుడ్ నియోజకవర్గంలో మూడు వేల మందితో నాయకత్వం తయారు చేయాలని గతంలోనే నేతలకు సూచించారు. మొత్తం తెలంగాణలో లక్ష మంది సైనికులు తయారు కావాలన్నారు. బిజెపి కూడా ఇదే పద్ధతిలో ఆలోచిస్తోంది. ఇటీవల ఎస్టీ,ఎస్టీ నియోజకవర్గాలపై దృష్టి సారించి కార్యాచరణ సిద్ధం చేశారు.

# ఉచిత వైద్య శిబిరాలుపేదలకు వరం లాంటివి

: అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా.

ఆరోగ్యమే మహాభాగ్యం: సునీల్ కన్న.

కర్నూలు జూన్ 21 విభారె న్యూస్. ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరం లాంటివని ఏపీ ఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా అన్నారు ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు .బుధవారం కర్నూల్ నగర శివారు జోహారాపురంలో ని రహీమ్ మియ్య మసీదు వద్ద అమిలి యో హాస్పిటల్ సౌజన్యంతో ఏపీ న్యూస్ టివి ఛానల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందర్భంగా పలువురు పేద రోగులకు ఆయన మందులను పంపిణీ చేశారు .అనంతరం మాట్లాడుతూ




సామాజిక దృక్పథంతో శివారు ప్రాంతాల్లో బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు .ప్రజల వద్దకే వైద్యులను తీసుకొచ్చి ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మార్చే ప్రయత్నం చేస్తున్న అమి లియో హాస్పిటల్ వైద్యులను ఏపీ న్యూస్ టీవీ ఛానల్ సిబ్బందిని అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్బాషా అభినందించారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ సునీల్ కన్నా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు కర్నూలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏపీ న్యూస్ టీవీ ఛానల్ అమిలి యో హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .పేద ప్రజలందరికీ ఉచిత వైద్య శిబిరానికి హాజరైన ప్రజలందరికీ ఉచితంగా గుండె సంబంధిత కంటి పరీక్షలు బీపీ షుగర్ టు డి ఎకో లాంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం అభినందించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. 22వ వార్డు వైసిపి ఇన్చార్జ్ షేక్ మొయిన్ భాష మాట్లాడుతూ మజీద్ రహీమ్ మియా నందు కులమతాలకు అతీతంగా ప్రజలందరి కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు .మసీదులో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప శుభకార్యం లాంటిదని ఆయన అభివర్ణించారు .ఈ కార్యక్రమంలో ఏపీ న్యూస్ టీవీ ఛానల్ చైర్మన్ అబ్దుల్ సత్తార్, సీనియర్ జర్నలిస్టు విజయ్, ర హీం మియా మసీదు ఇమామ్ హఫీజ్ బషీర్ అహ్మద్ నూరి, అమిలి యో హాస్పిటల్ మేనేజర్ వరప్రసాద్ ,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి డాక్టర్ యశోద, టెక్నీషియన్లు దివాకర్ అనసూయమ్మ ,వైద్య సిబ్బంది స్వప్న ,క్యాంప్ మేనేజర్ సుకన్య తదితరులు పాల్గొని వందలాదిమంది పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు.

# గస్తీని పటిష్ఠంగా అమలు చేయాలి

.- జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్.





కర్నూలు జూన్ 21 విభారె న్యూస్. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో 92 మంది సిసిటిఎన్ఎస్ పోలీసులతో ఈ ?బీట్స్ పై శిక్షణ కు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ బుధవారం ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలో ఈ ? బీట్స్ (గస్తీ) పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా రాత్రి, పగటి గస్తీ లు నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఒక రోజు శిక్షణ లో సిసిటిఎన్ఎస్ కంప్యూటర్ పోలీసులు నేర్చుకున్న విషయాలను తమ యొక్క పోలీసుస్టేషన్ లలో గస్తీ కి వెళ్ళే పోలీసు అధికారులు, సిబ్బంది యొక్క మొబైల్ ఫోన్ లలో వాళ్ళ యొక్క సి ఎఫ్ ఎం ఎస్ ఐ డి తో ఈ - బీట్ సిస్టమ్ ను ఇన్ స్టాల్ చేయించాలన్నారు. జూన్ 24 వ తేది లోపు ఈ ? బీట్ సిస్టమ్ జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్ లలో అమలులో ఉండాలన్నారు. ఆయా సబ్ డివిజన్ ల పరిధిలలో బీట్ పాయింట్స్, రౌడీషీటర్స్, చెడు ప్రవర్తన గల వారి ఇళ్ళను, ప్రదేశాలను గుర్తించి ఈ - బీట్స్ బాగా చేయాలన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్ నుండి ఈ ? బీట్ సిస్టమ్ ను మానిటరింగ్ చేస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు అబ్దుల్ గౌస్, గుణశేఖర్ బాబు, రామయ్యనాయుడు, మనోహర్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థి కి ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్ ) ఆధ్వర్యంలో ఘన సన్మానం



పత్తికొండ, జూన్ 22విభారె న్యూస్ : జిల్లాలోని తుగ్గలి మండలము కొత్తపల్లి గుడిసెలు గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి దేవరకొండ అనిల్ కుమార్ నగరంలోని ఆచార్య అకాడమీ లో ఇంటర్ చదివిన విద్యార్థి కి జె ఇ ఇ అడ్వాన్స్ డ్ లో ఎస్టీ కేటగిరీలో జాతీయ స్థాయిలో 373 వ ర్యాంక్ సాధించిన విద్యార్థి కి ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్)ఆధ్వర్యంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి ఎస్ శ్రీనివాసకుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి భవిష్యత్ లో మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. అదేవిధంగా గిరిజన విద్యార్థి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి సహకారం అంధించిన ఆచార్య అకాడమీ అధ్యాపకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు ,జిల్లాప్రధాన కార్యదర్శి వెంకటేష్ ,రాయలసీమ జె ఏ సి నాయకుడు సురేంద్ర ,ఉపేంద్ర,విద్యార్థి తల్లి దండ్రులు రామంజినేయులు , నాగలక్ష్మి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం గెస్ట్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి.

సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్.

కర్నూలు, జూన్ 22విభారె న్యూస్ :కేజీబీవీలో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులు గత ఆరు సంవత్సరాలుగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా నియామకమైన ఉద్యోగులకు ఉద్యోగ భద్రత,గెస్ట్ ఉద్యోగులకు భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక కలెక్టరేట్ వద్ద కేజీబీవీ పార్ట్ టైం,గెస్ట్ ఉద్యోగులు చేసిన నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి జె. నాగేశ్వరరావు,ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి విజయ్ హాజరై మాట్లాడారు. పార్ట్ టైం ఉద్యోగులకు బదిలీలు చేయాలి. పార్ట్ టైం పేరుతో ఫుల్ టైం పనిచేస్తున్న ఉద్యోగులను కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్పు చేయాలని,పనికి తగిన వేతనం రూ. 26,750 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కేజీబీవీలో 17రకాల పోస్టులు దాదాపు 6,493 ఖాళీ పోస్టులలో మెరిట్ ప్రకారంగా 1500 మందికి డిఇఓ కార్యాలయం నందు బుధవారం ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూల వల్ల పార్ట్ టైం ఉద్యోగులకు గ్యారెంటీ ఉద్యోగ భద్రత ఉండదని అభద్రతా భావనతో ఉన్నారు. వారి డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యోగులందరూ ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని ఆరు పిలుపునిచ్చారు. తక్షణమే పార్ట్ టైం ఉద్యోగులకు గెస్ట్ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కరించకపోతే రానున్న కాలంలో నియామకమైన కాంట్రాక్టు ఉద్యోగులు టీచర్లు,పార్ట్ టైం ఉద్యోగులు 17రకాల ఉద్యోగులు ఐక్యమై పోరాడి హక్కులు సాధించుకోవాలని వారు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీలమ్మ,సోఫియా, రంజిత,శ్రీలలిత,లలితా దేవి,షకీలా, లీలమ్మ,శివలక్ష్మి,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# 25న ఢిల్లీకి పొంగులేటీ, జూపల్లి

హైదరాబాద్, జూన్ 21, (న్యూస్ పల్స్)అసెంబ్లీ ఎన్నికల ఏడాదిలోకి ప్రవేశించింది తెలంగాణ. దీనికి సంబంధించిన వేడి రాజుకుంటోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి ఇక ఎంతో సమయం లేదు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికార భారత్ రాష్ట్ర సమితి.. హ్యాట్రిక్‌పై గురి పెట్టింది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటోంది. ఇందులో భాగంగా- ముఖ్యమంత్రి కేసీఆర్.. ఇప్పటికే జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టారు. నాగర్‌కర్నూలు, మంచిర్యాల, జోగుళాంబ గద్వాల.. జిల్లాల్లో ఇటీవలే పర్యటించారు. కొత్తగా నిర్మించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు, బీఆర్ఎస్ జిల్లా పార్టీ ఆఫీసులను ప్రారంభించారు. ప్రగతి నివేదన పేరుతో నిర్వహించిన బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలపై వరాల జల్లును కురిపించారు. అదే సమయంలో కాంగ్రెస్ జూలు విదిలిస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి వచ్చేలా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుంటోంది. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయాన్ని నిలువరించడానికి సర్వశక్తులను ఒడ్డుతోంది. కర్ణాటక ఫార్ములాను అనుసరించేలా వ్యూహాలపై కసరత్తు సాగిస్తోంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలో చేరికలకూ అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఖమ్మం, జోగులాంబ గద్వాల జిల్లాలకు చెందిన సీనియర్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావును పార్టీలో చేర్చుకోవడానికి అవసరమైన చర్యలన్నింటినీ పూర్తి చేసింది కాంగ్రెస్. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు పొంగులేటి. ఆ తరువాత చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్‌లో జాయిన్ అయ్యారు గానీ అక్కడ ఎక్కువ కాలం పాటు కొనసాగలేకపోయారు. జూపల్లి కృష్ణారావు పరిస్థితీ అంతే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరినప్పటికీ.. ఆ పార్టీకి దూరం అయ్యారు. ఇప్పుడిక మళ్లీ సొంతగూటికి చేరబోతోన్నారు జూపల్లి. పొంగులేటితో కలిసి కాంగ్రెస్ కండువాను కప్పుకోవడానికి సమాయాత్తమౌతోన్నారు. దీనికోసం వారిద్దరూ బుధవారం వేర్వేరుగా తమ అనుచరులతో భేటీ కానున్నారు. గర్ల్ ఫ్రెండ్ ను ఇలాకూడా చంపుతారా ?, మాట్లాడాలని ఆటో కుర్చోపెట్టిన ప్రియుడు? కాంగ్రెస్‌లో చేరబోతోన్న విషయాన్ని వారిద్దరూ ఈ భేటీ అనంతరం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సైతం వారిని స్వయంగా కలుస్తారని తెలుస్తోంది. ఈ నెల 25వ తేదీన దేశ రాజధానిలో రాహుల్ గాంధీతో సమావేశం




కానున్నారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా కాంగ్రెస్ తీర్థాన్ని పుచ్చుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో షర్మిల సైతం త్వరలోనే కాంగ్రెస్‌లో చేరొచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది.మారిన కాంగ్రెస్ తీరు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వలసలతో వెలవెలబోతే.. చేరికలతో బీఆర్ఎస్ కిటకిటలాడింది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా రివర్స్ అయ్యింది. ఎన్నాళ్లకెన్నాళ్లకు ఎన్నెళ్లు తిరిగొచ్చే మా ఇళ్లకు అన్న పాట చందంగా తయారైంది తెలంగాణ కాంగ్రెస్ పరిస్థితి. గత ఎనిమిదేళ్లుగా ఎగ్జిట్ తప్ప ఎంట్రీ అన్నదే తెలియని ఆ పార్టీకి ఇప్పుడు కుప్పతెప్పలుగా చేరికలు ఉంటున్నాయి.ఎనిమిదేళ్లకు పైగా పార్టీ నుంచి వెళ్లిపోయేవారే తప్ప పార్టీలోకి వస్తామంటూ తలుపుతట్టిన వారే లేదు. దానికి తోడు వరుస ఎన్నికలలో డిపాజిట్లు సైతం కోల్పోయి డీలా పడిన కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు కొత్త జోష్ కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ తమదే నంటూ చెప్పుకోవడానికి కూడా ముఖం చెల్లనంతగా డీలా పడిన కాంగ్రెస్ కు ఇప్పుడు రాష్ట్రంలో డిమాండ్ పెరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత తొలి సారిగా ఆ పార్టీలో గెలుపు ధీమా కనిపిస్తోంది. ఇప్పటి వరకూ బాబ్బాబు రండి అంటూ ప్రత్యర్థి పార్టీలలోని అసమ్మతి నేతలను కాంగ్రెస్ బతిమలాడుకునే పరిస్థితి ఉండేది.అయితే ఇప్పుడు అది రివర్స్ అయ్యింది. పెద్ద సంఖ్యలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ గూటికి చేరేందుకు క్యూ కడుతున్నారు. ఇప్పుడు చేరికలకు షరతులు పెట్టే స్థితిలో కాంగ్రెస్ ఉంది. కాంగ్రెస్ ఏ షరతులు పెట్టినా సర్దుకు పోయేందుకు ఇతర పార్టీల నుంచి వస్తున్న వారు అంగీకరంచేందుకు రెడీగా ఉన్నారు. ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ లో టికెట్ల లొల్లి కూడా ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున వలసలకు కారణమౌతోంది. పట్నం మహేందర్ రెడ్డి విషయమే తీసుకుంటే.. ఆయన గత ఎన్నికలలో రేవంత్ రెడ్డిని ఓడించడానికి కొడంగల్ పై పూర్తి కాన్సన్ ట్రేట్ చేశారు. రేవంత్ రెడ్డిపై తన తమ్ముడిని గెలిపించుకున్నారు.కానీ తన సొంత నియోజకవర్గంలో మాత్రం పరాజయం పాలయ్యారు. అక్కడ నుంచి విజయం సాధించిన పైలట్ రోహిత్ రెడ్డి ఆ తరువాతి పరిణామాలలో బీఆర్ఎస్ (అప్పుడు టీఆర్ఎస్) గూటికి చేరారు. ఇప్పుడు కేసీఆర్ పైలట్ రోహిత్ రెడ్డికే వచ్చే ఎన్నికలలో టికెట్ కన్ ఫర్మ్ చేశారు. దీంతో పట్నం మహేందర్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆయనలాగే బీఆర్ఎస్ లో చాలా మంది బలమైన నేతలకు టికెట్ దక్కే అవకాశాలు లేవు. సిట్టింగులకే టికెట్లు అంటూ ప్రకటించిన కేసీఆర్ ఆ తరువాత పని చేసే వారికే అంటూ చిన్న సవరణ చేసినా.. ఆపరేషన్ ఆకర్ష్ తో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చి చేరిన సిట్టింగులు ధీమాగా ఉంటే.. పార్టీ కోసం కష్టపడి మాజీలుగా ఉన్న వారంతా అసంతృప్తితో రగిలిపోతున్నారు.ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ లో కి వచ్చే వారిలో టీఆర్ఎస్ అసంతృప్త నేతలే అధికంగా ఉంటారని అంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనలో ఆయన సమక్షంలో ఎక్కువగా ఉన్నాయి. మల్లు రవి నేతృత్వంలో రేవంత్ నియమించిన కమిటీ ఇప్పటికే కాంగ్రెస్ లో వచ్చి చేరే వారి జాబితాను సిద్ధం చేసే పనిలో ఉంది.

## ఫైవ్‌స్టార్ హోటల్‌లో రెండేండ్లు జల్సా..ఆపై బిల్లు చెల్లించకుండా చెక్కేశాడు..!




న్యూఢిల్లీ : ఫైవ్‌స్టార్ హోటల్‌లో రెండేండ్ల పాటు మకాం వేశాడు. ఐదు నక్షత్రాల ఆతిథ్యం స్వీకరించి ఆపై బిల్లు చెల్లించకుండా చెక్కేశాడు. 603 రోజులు అప్పనంగా అతిథి మర్యాదలు పొందిన ఆ వ్యక్తి స్టార్ హోటల్‌ను రూ. 58 లక్షలకు ముంచేసి చుక్కలు చూపాడు. ఢిల్లీలోని ఐజీఐ విమానాశ్రయానికి సమీపంలోని రోజేట్ హౌస్ అనే హోటల్‌లో ఈ ఘటన జరగ్గా ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో హోటల్ అధికారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం రోజేట్ హౌస్ మోటల్‌లో అంకుష్ దత్తా అనే అతిథి 603 రోజుల పాటు గడిపడంతో రూ. 58 లక్షల బిల్లు అయింది.బిల్లు మొత్తంలో ఒక్క పైసా కూడా చెల్లించకుండా దత్తా హోటల్ రూం ఖాళీ చేశారు. హోటల్ నిబంధనలకు విరుద్ధంగా దత్తాను హోటల్‌లో ఉండేలా ఫ్రంట్ ఆఫీస్ విభాగం హెడ్ ప్రేమ్ ప్రకాష్ సహకరించాడని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. దత్తాతో లాలూచీ పడి కొంత డబ్బును రాబట్టి ఎక్కువ కాలం నిందితుడు హోటల్‌లో ఉండేందుకు ప్రకాష్ సహకరించాడని హోటల్ యాజమాన్యం అనుమానిస్తోంది.2019 మే 30న హోటల్‌లో చెకిన్ అయిన దత్తా ఒక రాత్రికే రూంను బుక్ చేసుకున్నాడని, ఆయన మరుసటి రోజు మే 31నే చెకవుట్ కావాల్సి ఉండగా హోటల్ సిబ్బందితో కుమ్మక్కై 2021 జనవరి 22 వరకూ స్టే చేశాడని యాజమాన్యం చెబుతోంది. హోటల్ నిబంధనల ప్రకారం ఎవరైనా గెస్ట్ తన బకాయిలను 72 గంటలకు మించి చెల్లించకుండా ఉంటే ఆ విషయాన్ని సీఈవో, ఫైనాన్షియల్ కంట్రోలర్ దృష్టికి తీసుకువెళ్లాల్సి ఉండగా, ప్రకాష్ మాత్రం దత్తా బకాయిల వ్యవహారాన్ని సీఈవో, ఎఫ్‌సీకి సమాచారం అందించలేదు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## స్థానిక చట్టాలను పాటిస్తాం: మస్క్



న్యూయార్క్: భారత్‌లో రైతులు ఉద్యమం చేస్తున్న సమయంలో.. ట్విట్టర్‌పై ఆ దేశం ఆంక్షలు విధించినట్లు మాజీ సీఈవో జాక్ డార్సీ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ ఆరోపణలపై ట్విట్టర్ సంస్థ ఓనర్ ఎలన్ మస్క్‌స్పందించారు. స్థానిక ప్రభుత్వ ఆదేశాలను తాము పాటిస్తామని మస్క్ అన్నారు. తమ వద్ద ఎటువంటి ఆప్షన్ లేదని, స్థానిక ప్రభుత్వ చట్టాలను గౌరవిస్తామని ఆయన అన్నారు. దేశం ఏదైనా.. స్థానిక చట్టాలను గౌరవిస్తూ వాటిని అనుసరించడమే శ్రేయస్కరం అని మస్క్ తెలిపారు. చట్టాలను వ్యతిరేకించడం సముచితం కాదన్నారు. వేర్వేరు ప్రభుత్వాలకు వేర్వరు నియమాలు, నియంత్రణలు ఉంటాయని, చట్టం ప్రకారం స్వేచ్ఛను అందించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తూ ఉంటామని మస్క్ అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న భారత ప్రధాని మోదీని కలిసిన తర్వాత మస్క్ ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## హోండురస్ జైలులో ఘర్షణ.. 41 మంది మహిళా ఖైదీలు మృతి



సెంట్రల్ అమెరికా లోని హోండురస్ లో దారుణం చోటు చేసుకుంది. మహిళా జైలులో చెలరేగిన అల్లర్లలో 41 మంది ఖైదీలు ప్రాణాలు కోల్పోయారు. మరికొంత మంది గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే..హోండురస్ రాజధాని తెగుసిగల్పాకు వాయువ్యంగా 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమారా మహిళా జైలు లో మంగళవారం ఖైదీల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణల్లో సుమారు 26 మంది మహిళా ఖైదీలు అగ్నికి ఆహుతయ్యారు. మరో 20 మంది బుల్లెట్ గాయాలు, కత్తిపోట్లతో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో ఏడుగురు ఖైదీలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు తెగుసిగల్పా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జైలులో ఉన్న రెండు గ్రూపుల మధ్య చోటు చేసుకున్న గొడవే ఈ మారణహోమానికి కారణమని తెలుస్తోంది.జైళ్లలో అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి అధికారులు ఇటీవల చేసిన ప్రయత్నాల కారణంగానే అల్లర్లు జరిగాయని హోండురస్ జైళ్ల శాఖ అధికారి జూలిస్సా విల్లాన్యువా తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరోవైపు తాజా ఘటనపై హోండురన్? అధ్యక్షురాలు జియోమర క్యాస్ట్రో స్పందించారు. మహిళా ఖైదీల మరణాలు.. తనను తీవ్రగ్భ్రాంతికి గురిచేశాయని తెలిపారు. నిందుతులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## బెస్ట్ ఎయిర్‌లైన్‌గా విస్తారా హ్యాట్రిక్



న్యూఢిల్లీ: విస్తారావిమానయాన సంస్థకు వరుసగా మూడో సారి ఇండియన్ బెస్ట్ ఎయిర్‌లైన్ అవార్డు లభించింది. స్కైట్రాక్స్ సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసింది. టాటా సన్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ వెంచర్‌తో నడుస్తున్న విస్తారా సంస్థ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 16వ స్థానంలో ఉంది. గత ఏడాదితో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఆ విమాన సంస్థ ర్యాంకు నాలుగు స్థానాలు మెరుగుపడింది. దీంతో ప్రపంచ మేటి 20 ఎయిర్‌లైన్స్‌లో వరుసగా రెండో సారి విస్తారా చోటు సంపాదించింది.బెస్ట్ ఎయిర్‌లైన్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఆసియా అవార్డును విస్తారా వరుసగా మూడోసారి గెలుచుకోవడం విశేషం. బెస్ట్ క్యాబిన్ సిబ్బంది, బెస్ట్ బిజినెస్ క్లాస్ ఎయిర్‌లైన్ అవార్డులను కూడా రెండోసారి విస్తారా సంస్థ సొంతం చేసుకున్నది. పారిస్ ఎయిర్ షో 2023 సమయంలో అవార్డులను ప్రకటించారు. ఏషియాలో బెస్ట్ ఎయిర్‌లైన్స్ సంస్థల్లో విస్తారాకు 8వ ర్యాంక్ వచ్చింది.

## 110 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్న రైలు నుంచి జారిపడ్డ యువకుడు

ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ రైల్వే స్టేషన్ లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అత్యంత వేగంగా వెళ్తున్న రైలు నుంచి కిందపడిన ఓ యువకుడు ఎలాంటి గాయాలు లేకుండా తప్పించుకుని అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు.పాటలీపుత్ర ఎక్స్‌ప్రెస్ రైలు గంటకు 110 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తోంది. ఈ క్రమంలో రైలు నుంచి ఓ యువకుడు ఒక్కసారిగా జారిపడ్డాడు. సుమారు వంద మీటర్ల మేర ప్లాట్ ఫాం మీద అలాగే జారుతూ రైలుతోపాటు ముందుకు వెళ్లాడు. అంత వేగంగా వెళ్తున్న రైలు నుంచి కింద పడ్డప్పటికీ ఆ యువకుడికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన విజువల్స్ అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లో రికార్డు అయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.




## సకల హంగులతో సర్వాంగ సుందరంగా ప్రభుత్వ పాఠశాలలు

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జూన్ 21, (న్యూస్ పల్స్) సకల హంగులతో సర్వాంగ సుందరంగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. సంగీత సత్యనారాయణతో కలిసి పాల్గొని త్రాగునీరు, ప్రహరీగోడ, మరుగుదొడ్లు, విద్యుత్ లైట్లు, గ్రీన్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్ పనులు, డిజిటల్ తరగతులు,తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఫర్నీచర్అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించా రు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఎగుర వేశారు. శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తూ ప్రైవేటుకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే తెలిపారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను 17 లక్షల 90 వేలతో, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను 48 లక్షల 69 వేల వ్యయంతో మన ఊరు మనబడి కింద అభివృద్ధి చేశామని అన్నారు. విద్యార్థులు కలిసి భోజనం చేసేందుకు డైనింగ్ హాల్, ప్రతి తరగతి గదిలో ఫాన్స్ లైటింగ్, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆధునిక టాయిలెట్ల నిర్మాణం, పాఠశాలకు పెయింటింగ్, కిచెన్ షెడ్ నిర్మాణం, విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు మొదలగు పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో దాదాపు 7500 కోట్లు పైగా ఖర్చు చేస్తూ మన ఊరు మన బడి కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ రూపొందించారని, అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో మొదటి దశలో 191 పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రారంభించుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో ఉన్నత తరగతుల్లో చదివి విద్యార్థులకు విషయ పరిజ్ఞానం సులువుగా అందాలనే ఉద్దేశంతో డిజిటల్ తరగతులను ప్రారంబిస్తున్నామని, ఢిల్లీ స్థాయిలో విద్యా వ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. శ్రద్ధ వహించలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాణ్యమైన విద్య ప్రతి పేదవాడికి అందాలనే ఉద్దేశంతో పాఠశాలను మన ఊరు మనబడి కింద అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల కోసం ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, రైతుబ ంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్, సాగునీరు, కులవృత్తుల ప్రోత్సాహం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ప్రజారోగ్య వ్యవస్థను బలోపే తం చేసిందని, విద్యపై సైతం శ్రద్ధ వహించి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

## 22న గోల్కొండ బోనాల ప్రారంభంతో 'ఆషాఢ' జాతర షురూ..

హైదరాబాద్ : ఈ నెల 22వ తేదీ నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో ఆషాఢ బోనాల జాతర ప్రారంభం కానుంది. మొట్టమొదటగా గోల్కొండ బోనాలు ప్రారంభం కానున్నాయి. లంగర్ హౌస్‌లో నిర్వహించే గోల్కొండ బోనాల తొట్టెల ఊరేగింపులో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డి, మహమూద్ అలీ పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆషాఢ బోనాల ఉత్సవాలతో నెల రోజులపాటు సందడిగా మారనున్నాయి జంట నగరాలు.



# తరచూ చేతులు శుభ్రపరచుకుంటున్నారా? లేదంటే కరోనావైరస్ మిమ్మల్ని వెంటాడుతుంది!!



ఇండియాలో కరోనావైరస్: కరోనా వైరస్ తో పోరాడటానికి చేతుల పరిశుభ్రత తప్పనిసరి ఎందుకంటే? సురక్షితంగా ఉండటానికి మీ చేతులను ఎప్పుడు, ఎలా కడగాలి అని తెలుసుకుందాం.కరోనావైరస్ వ్యాప్తి బుధవారం తీవ్రమైన మలుపు తిరిగింది, ఆరోగ్య మంత్రిత్వ శాఖ 23 కొత్త కేసులను నిర్ధారించింది. మరో రోజు తర్వాత భారతీయ కేసుల సంఖ్య 29 కి చేరుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఆసుపత్రులలో చాలా మంది ఇప్పటికీ పరిశీలనలో ఉన్నారు. బహిరంగ సభలకు దూరంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులకు సూచించింది. %జూఎ×ణ%-19 అని కూడా పిలువబడే కరోనావైరస్ సోకిన వ్యక్తి నుండి సులభంగా వ్యాపిస్తుంది. కరోనావైరస్ సోకిన వ్యక్తి దగ్గు, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, గొంతు నొప్పి వంటి లక్షణాలను అనుభవించవచ్చు మరియు కొంతమంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడవచ్చు. కరోనావైరస్ వ్యాప్తిని నివారించడానికి సరైన మార్గం ముందు జాగ్రత్త చర్యలను అనుసరించడం చాలా ముఖ్యం.తరచూ చేతులు శుభ్రపరచుకుంటున్నారా? లేదంటే కరోనావైరస్ మిమ్మల్ని వెంటాడుతుంది!!కరోనావైరస్ వ్యాప్తిని నివారించడానికి మీరు అనుసరించాల్సిన ప్రాథమిక దశ హ్యాండ్ వాషింగ్. నీరు లేదా సబ్బుతో చేతులు కడుక్కోవడం లేదా ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్ వాడకం వైరస్ తో సంబంధాన్ని నివారించడానికి ఉత్తమమైన పద్ధతిగా భావిస్తారు.తరచు చేతులు కడగడం ఎందుకు అంత ముఖ్యం?సోకిన వ్యక్తి దగ్గు మరియు తుమ్ము ఉంటే కొరోనావైరస్ చిన్న బిందువుల ద్వారా వ్యాపిస్తుంది. అటువంటి ఉపరితలాలను పీల్చడం లేదా తాకడం సంక్రమణ వ్యాప్తికి దారితీస్తుంది. సంక్రమణ వ్యాప్తికి ప్రాథమిక పరిశుభ్రతను పాటించడం చాలా ముఖ్యం. మీరు ప్రయాణించేటప్పుడు లేదా మీ ఇంటి వెలుపల ఉన్నప్పుడు, మీరు రోజంతా వివిధ ఉపరితలాలను తాకుతారు. మీరు వైరస్‌ను సంక్రమణతో ఏదైనా ఉపరితలాన్ని తాకితే దాన్ని పట్టుకోవచ్చు.మీ చేతులను సబ్బు మరియు నీటితో కడగడం లేదా ఆల్కహాల్ ఆధారిత హ్యాండ్ రబ్ ఉపయోగించడం వల్ల మీ చేతుల్లో ఉండే వైరస్లను చంపుతుంది. అలాగే, చేతులు కడుక్కోవడానికి ముందు మీ కళ్ళు, ముక్కు మరియు నోటిని తాకకుండా ఉండండి.మీరు ఎప్పుడు చేతులు కడుక్కోవాలి?మీరు ఎప్పుడు చేతులు కడుక్కోవాలి?


మామూలు కంటే తరచుగా చేతులు కడుక్కోవాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, మీరు చేతులు కడుక్కోవాలి. దగ్గు లేదా తుమ్ము తరువాత జబ్బుపడినవారిని చూసుకునేటప్పుడు మీరు ఆహారాన్ని తయారుచేసే ముందు, సమయంలో మరియు తరువాత తినడానికి ముందు టాయిలెట్ వాడకం తరువాత చేతులు మురికిగా కనిపించి ఉన్నప్పుడు సాధు జంతువులు లేదా జంతువుల వ్యర్థాలను తొలగించిన తరువాత అవసరమైనప్పుడు మరియు ఎక్కడైనా మీ చేతులను ఉంచడానికి ఎల్లప్పుడూ ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్‌ను ఉంచండి మరియు క్రమం తప్పకుండా మీ చేతులను బాగా కడగాలి.చేయవలసినవి మరియు చేయకూడనివిచేతులు కడుక్కోవడం సంక్రమణను నివారించడానికి సులభమైన మార్గం. మీ చేతులు ఎప్పుడు కడగాలి, హ్యాండ్ శానిటైజర్‌ను ఎలా ఉపయోగించాలో మరియు మీ పిల్లలతో ఎలా వ్యవహరించాలో తెలుసుకోండి. రోజూ చేతులు కడుక్కోవడం అనారోగ్యానికి గురికాకుండా మరియు వ్యాధిని వ్యాప్తి చేయడానికి ఉత్తమ మార్గం. ఎప్పుడు, ఎలా చేతులు సరిగా కడగాలి చూద్దాం.ఎప్పుడు చేతులు కడుక్కోవాలిమీరు రోజంతా ప్రజలను మరియు వస్తువులను తాకినప్పుడు, సూక్ష్మక్రిములు మీ చేతుల్లో పేరుకుపోతాయి. మీరు మీ కళ్ళు, ముక్కు లేదా నోటిని తాకినట్లయితే, ఈ సూక్ష్మక్రిములు ఎక్కువ ప్రదేశాలకు వ్యాపిస్తాయి. మీ చేతులను సూక్ష్మక్రిములు లేకుండా ఉంచడం అసాధ్యం అయితే, క్రమానుగతంగా మీ చేతులు కడుక్కోవడం బ్యాక్టీరియా, వైరస్లు మరియు ఇతర సూక్ష్మజీవుల వ్యాప్తిని నివారించడంలో సహాయపడుతుంది.మీ చేతులు కడుక్కోవడానికి సరైన మార్గంమీ చేతులు కడుక్కోవడానికి సరైన మార్గంచేతులు కడుక్కోవడానికి సరైన మార్గం ఉంది. దీనిని ఐదు దశలుగా విభజించవచ్చు మీ చేతులను (మరియు ముంజేయిని) శుభ్రమైన నీటితో కడగాలి. కుళాయిని ఆపివేసి, చేతులకు యాంటీబ్యాక్టీరియల్ బ్బును వర్తించండి. మీ చేతులను కలిపి రుద్దండి మరియు సబ్బును రుద్దండి. మీ మణికట్టు, వేళ్లు మరియు మీ గోళ్ళ క్రింద సబ్బుతో రుద్దరడం మర్చిపోవద్దు.లి కనీసం 20 సెకన్ల పాటు మీ చేతులను స్క్రబ్ చేయండి.మీ చేతులను శుభ్రమైన కాగితం లేదా టవల్ మరియు హ్యాండ్ డ్రైయర్‌తో ఆరబెట్టండి.ఈ పనులు చేసినప్పుడు మీరు చేతులు కడుక్కోవచ్చుఈ పనులు చేసినప్పుడు మీరు చేతులు కడుక్కోవచ్చు ఆహారం తయారీ గాయాలకు చికిత్స చేసేటప్పుడు లేదా రోగులను చూసుకునేటప్పుడులి కాంటాక్ట్ లెన్స్‌లను ఉంచేటప్పుడు లేదా తొలగించేటప్పుడుటాయిలెట్ ఉపయోగిస్తున్నప్పుడు డైపర్ మార్చేటప్పుడు లేదా టాయిలెట్‌తో పిల్లవాడిని శుభ్రపరిచేటప్పుడు జంతువులను తాకినప్పుడు, ఆహారం లేదా జంతువుల వ్యర్థాలను కదిలించడం ముక్కు కారటం, దగ్గు లేదా తుమ్మువ్యర్థాలను నిర్వహించేటప్పుడుదగ్గు, తుమ్ము, జలుబుదగ్గు, తుమ్ము, జలుబుమీ ముక్కు దగ్గు లేదా తుమ్ము అయితే చాలా జాగ్రత్తలు తీసుకోండి. తుమ్ము నుండి వచ్చే అంటువ్యాధులు గాలిలో గంటలు ఉండిపోతాయి మరియు అనేక రకాల వైరస్లు జలుబుకు కారణమవుతాయి. ఒక వ్యక్తికి ఇన్ఫ్లుఎంజా వైరస్ సోకిన తరువాత, వైరస్ లేదా బ్యాక్టీరియా మన శరీర ఉపరితలంపై నిమిషాల నుండి గంటలు జీవించగలదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.రెస్టారెంట్ల విషయంలో జాగ్రత్తగా ఉండండిమీరు తినడానికి బయటకు వెళ్ళినప్పుడు, మీరు తలుపులు తెరవడానికి, కుర్చీని బయటకు తీయడానికి మరియు మెనుని నిర్వహించడానికి మీ చేతులను ఉపయోగిస్తారు. కాబట్టి, మీరు తినడానికి ముందు చేతులు కడుక్కోవాలి.పబ్లిక్ రెస్ట్రూమ్‌లలోవిశ్రాంతి గదిని ఉపయోగించిన తర్వాత మిల్లర్ల చేతులు కడుక్కోవడం కూడా గమనించాల్సిన విషయం. పబ్లిక్ రెస్ట్రూమ్ తలుపు అణువు యొక్క కేంద్రం. మీరు మీ చేతులను బాగా చూసుకోవాలి.

మీ చేతులు శుభ్రంగా ఉంచడానికి తలుపు తెరవడానికి న్యాప్‌కిన్లు లేదా కాగితం ఉపయోగించండి.శానిటైజర్ మీ చేతులు శుభ్రంగా ఉంచడానికి శానిటైజర్‌ను కూడా వాడండి. కనీసం 60 శాతం ఆల్కహాల్ కలిగి ఉన్న శానిటైజర్ వాడండి. కనీసం 20 సెకన్ల పాటు మీ చేతుల్లో రుద్దండి. చేతులు చాలా మురికిగా లేదా జిడ్డుగా ఉంటే ఇది పనిచేయదు.పిల్లలను కూడా ప్రోత్సహించవచ్చుమీ పిల్లలను తరచుగా చేతులు కడుక్కోవడానికి ప్రోత్సహించండి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారికి సహాయపడండి. దీన్ని ఎలా చేయాలో వారికి నేర్పండి. చిన్న పిల్లలకు ఆల్కహాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్ వాడకాన్ని పర్యవేక్షించండి. ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్లను మింగడం ప్రమాదకరం.

# రోజూ చేసే ఈ కామన్ మిస్టేక్స్ వల్ల జుట్టు రాలడం అధికం అవుతుంది..



మందపాటి అందమైన జుట్టు ఉండాలనే కోరిక ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ నేటి ప్రపంచంలో జుట్టు సమస్య ఏమిటంటే ఇది ప్రతి ఒక్కరినీ దూరంగా ఉంచుతుంది. ప్రతి ఒక్కరూ జుట్టు అందంగా ఆకర్షనీయంగా ఉండాలని జాగ్రత్తగా చూసుకోవడానికి ప్రయత్నిస్తారు అనేది నిజం. అయినప్పటికీ, మన దైనందిన జీవితంలో చాలా సాధారణమైన తప్పులు జుట్టు ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. జుట్టు సంరక్షణలో అతి పెద్ద తప్పు ఏమిటంటే, జుట్టుకు రంగు వేయడం, స్టైల్ కోసం జుట్టును హీట్ చేయడం, రసాయనాలను ఉపయోగించడం. కానీ కొన్ని చిన్న తప్పులు మీ జుట్టును నాశనం చేస్తాయని మీరు నమ్ముతున్నారా? నమ్మాలి ఈ సాధారణ తప్పులలో కొన్నింటిని మేము మీకు ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నాము.. 1. వేడి నీటిలో షవర్ చేయడం జుట్టును వేడి నీటిలో స్నానం చేయడం అందరికీ నచ్చుతుంది. కానీ అలా చేసే అలవాటు మీరు ఊహించని విధంగా మీ జుట్టును నాశనం చేస్తుంది. అధిక వేడి నీటితో జుట్టును కడగడం లేదా స్నానం చేయడం వల్ల జుట్టులోని సహజ నూనె మరియు పోషకాలను కోల్పోతుంది. కాబట్టి మీరు మీరు తలస్నానం చేయాల్సి వస్తే తలకు గోరువెచ్చని నీటిని ఉపయోగించండి మరియు కండీషనర్‌ను చల్లటి నీటితో వాడండి. ఇది జుట్టు యొక్క క్యూటికల్స్ ను మూసివేయడానికి మరియు జుట్టు ఆరోగ్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది. 2. జుట్టును ఆరబెట్టడానికి టవల్ ఎంపిక తప్పుగా ఉండటం సాధారణంగా మనం శరీరం మరియు జుట్టును ఆరబెట్టడానికి ఒకే టవల్ ఉపయోగిస్తాము. కానీ అలా చేయడం వల్ల తలలో తేమ పీల్చుకోదు. అందువల్ల తలకు మెత్తగా ఉండే కాటన్ టవల్ ను ఉపయోగించడం వల్ల జుట్టుకు హాని కలగకుండా ఉంటుంది. జుట్టు నుండి తేమను గ్రహిస్తుంది. ఒకే టబల్ ఉపయోగించడం వల్ల జుట్టు విరిగిపోయి ఇబ్బందుల్లో పడతారు. సాధారణ టెర్రిక్లాత్ తువ్వాళ్లు జుట్టు మీద కఠినంగా ఉంటాయి మరియు తగినంత జుట్టు ఘర్షణకు కారణమవుతాయి. కాబట్టి మీరు ఏమి చేయగలరో దానికి సమాధానం మైక్రోఫైబర్ తువ్వాళ్లు లేదా జుట్టు కోసం తయారు చేసిన హెయిర్ టవల్స్ కూడా వాడండి. జుట్టును సున్నితంగా తీయడానికి వాటిని కొనడం లేదా మీ పాత కాటన్ టీ-షర్టులను ఉపయోగించడం మంచిది. 3. అధిక డ్రై షాంపూల వాడకం హెయిర్ షాంపూ రోజువారీ జుట్టు ఉత్పత్తులలో ఒకటి. కొంతమంది జుట్టును రిఫ్రెష్ చేయడానికి పొడి షాంపూలను ఉపయోగించడం అలవాటు చేసుకుంటారు, ముఖ్యంగా వారు సోమరితనం ఉన్నప్పుడు. కానీ ఇది చాలా చెడ్డ పద్ధతి. పొడి షాంపూని అధికంగా వాడటం వల్ల చర్మం రంధ్రాలను మూసివేసి జుట్టు నుండి అవసరమైన పోషకాలను తొలగిస్తుంది. ఇది అన్ని రకాల జుట్టు సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి పొడి షాంపూలను వీలైనంత వరకు నిషేధించండి. 4. జుట్టు దువ్వెనలో పొరపాట్లు అధిక పీడనం జుట్టు చిందరవందరగా లేదా చిన్న నోడ్యూల్స్ ద్వారా దువ్వినప్పుడు జుట్టు విరిగిపోతుంది. బదులుగా, మీ జుట్టును వీలైనంత నిదానంగా దువ్వాలి. మృదువైన వెడల్పు పళ్ళు ఉన్న దువ్వెన ఉపయోగించండి. చాలా టైట్ బ్యాండ్ వాడటం మరియు జుట్టును పైకి లాగడం కూడా మంచిది కాదు. జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. 5. దిండు కవర్స్ మీరు ఈ విషయంలో కొంచెం ఆశ్చర్యకరంగా మరియు ప్రవర్తనాత్మకంగా చూడవచ్చు. కానీ నిజం ఏమిటంటే కొన్ని దిండు కవర్లు మీ జుట్టును కూడా దెబ్బతీస్తాయి. సాధారణంగా ఉపయోగించే కాటన్ దిండు కవర్లు జుట్టు చిక్కులు, జుట్టు విచ్ఛిన్నం మరియు జుట్టు రాలడం వంటివి పెంచుతాయి. సిల్క్ మృదువైన దిండు కవర్లు నిద్రవేళకు సిఫార్సు చేయబడతాయి. మీరు నిద్రపోయేటప్పుడు ఇవి జుట్టుకు హాని కలిగించవు. రోజూ కలిసి చేసే సాధారణ తప్పులు కూడా జుట్టు ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాన్ని చూపుతాయి. మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోకుండా మీరు పెద్ద తప్పులు చేయకపోతే మీ జుట్టును నిర్వహించడం చాలా కష్టమైన పని. ఏదేమైనా మీ జుట్టు ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి.



# ముఖం మరియు శరీరంపై కనిపించే తెల్లని మచ్చల కోసం సాధారణ ఇంటి చిట్కాలు



శరీరంలో తెల్లని మచ్చలు పి ఆల్బా లేదా శరీరంలో పాలిమార్ఫిక్ లైట్ విస్ఫోటనం అనే పరిస్థితి వల్ల కలుగుతాయి. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి చేసే కణాలు దొరికినప్పుడు తెల్లటి మచ్చలు వంటి ఈ రకమైన బొల్లి కణాలు లేదా మచ్చలు ముఖం మీద మరియు శరీరంపై కనిపిస్తాయి. కానీ ఈ రకమైన చర్మ సమస్యను చాలా తీవ్రంగా తీసుకోవాలి, ఎందుకంటే ఇది బహిరంగంగా ఉండటం వల్ల మన విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ముఖం మీద మాత్రమే కాదు, శరీరంలోని ఏ భాగానైనా. సూర్యుని అతినీలలోహిత కిరణాలకు చర్మం గురికావడం వల్ల ఈ రకమైన తెల్లని మచ్చలు కూడా వచ్చే అవకాశం ఉంది. పిగ్మెంటేషన్ మొదట సూర్యకిరణాల వల్ల చర్మంలో కనిపిస్తుంది మరియు తరువాత అది తెల్లని మచ్చలుగా మారుతుంది. ఈ రోజుల్లో మార్కెట్లో అనేక రకాల క్రీములు మరియు లోషన్లు అందుబాటులో ఉన్నాయి, ఈ సమస్యను పరిష్కరిస్తారు. తయారీ సంస్థలు వడదెబ్బ మరియు తెల్లని మచ్చలను నివారిస్తాయని హామీ ఇస్తున్నాయి. కానీ ఎక్కువ సమయం తీసుకుంటే అది దుష్ప్రభావాలకు కారణమవుతుంది. అయితే వీటి కంటే ఎక్కువ ప్రభావవంతమైన అనేక హెూం రెమెడీస్ చర్మ సమస్యలను తగ్గించగలవు. ఈ రకమైన తెల్ల మచ్చలను తొలగించడానికి చేయగలిగే కొన్ని హెూం రెమెడీస్ జాబితాను ఇక్కడ మేము మీకు అందిస్తున్నాము. కొబ్బరి నూనె కొబ్బరి నూనెలో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి మరియు ఇది చర్మంపై తెల్లని మచ్చలను తొలగించడానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ మరియు తేమగా చేస్తుంది. కావలసినవి: • 2-3 స్పూన్ల కొబ్బరి నూనె ఉపయోగ విధానం: కొబ్బరి నూనె కొన్ని చుక్కలను తీసుకొని తెల్లటి మచ్చలు ఉన్న చర్మ ప్రాంతానికి మసాజ్ చేయండి. సుమారు 5 నిమిషాలు ఇలా చేయండి. ప్రతి రాత్రి పడుకునే ముందు ఈ అలవాటును పాటించండి. మరుసటి రోజు ఉదయం నిద్రలేచిన వెంటనే శుభ్రం చేసుకోండి. అల్లం కావలసినవి: • అల్లం రసం ఉపయోగ విధానం: కొన్ని అల్లం ముక్కలు రుబ్బు లేదా జాజీ రసం తీసుకోండి.ఈ తాజా అల్లం రసాన్ని చర్మంపై తెల్లటి మచ్చలకు రాయండి. ఇది మీ చర్మంపై 5 నుండి 10 నిమిషాలు ఉండనివ్వండి. తరువాత సహజ నీటితో శుభ్రం చేసుకోండి. గ్రీన్ టీ కావలసినవి: • గ్రీన్ టీ బాగ్ • 1 కప్పు నీరు • కాటన్ కర్రలు ఉపయోగ విధానం: ఒక కప్పులో నీరు వేడి చేసి అందులో గ్రీన్ టీ బ్యాగ్ ముంచండి. అది చల్లబరుస్తుంది వరకు వదిలివేయండి. తరువాత తెల్లని మచ్చలు కనిపించే ప్రదేశానికి వర్తించండి. సుమారు 10 నుండి 15 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై సాధారణ నీటితో శుభ్రం చేసుకోండి. బొప్పాయి కావలసినవి: బొప్పాయి పండ్లు కొన్ని ముక్కలు ఉపయోగ విధానం: బొప్పాయి పండ్లను చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. తెల్లటి మచ్చలు కనిపించే చోట ఈ ముక్కను మీ చర్మంపై రాయండి. సుమారు 15 నుండి 20 నిమిషాలు అలాగే ఉంచండి. 20 నిమిషాల తరువాత, మీరు దానిని కడగవచ్చు. మీరు 20 నిమిషాల తర్వాత కడిగేయవచ్చు. బదులుగా బొప్పాయి పేస్ట్ ఉపయోగించవచ్చు. ఆవ నూనె కావలసినవి: • 2-3 టేబుల్ స్పూన్లు ఆవ నూనె • చాలా తక్కువ పసుపు ఉపయోగ విధానం: ఒక గిన్నె తీసుకొని అందులో 3 టేబుల్ స్పూన్ల ఆవ నూనె ఉంచండి. అప్పుడు దీనికి కొద్దిగా పసుపు వేసి బాగా కలపాలి.ఈ మిశ్రమాన్ని ప్రభావిత చర్మ ప్రాంతానికి అప్లై చేసి సుమారు 15 నిమిషాలు ఉంచండి. 15 నిమిషాల తరువాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. గంధపు పొడి కావలసినవి: 1 టేబుల్ స్పూన్ నువ్వుల పొడి • 1 టేబుల్ స్పూన్ తేనె ఉపయోగ విధానం: రెండు పదార్థాలను బాగా కలపండి మరియు మందపాటి పేస్ట్ తయారు చేయండి. చర్మం ఉన్న ప్రాంతానికి మచ్చలతో రాయండి. 10 నిమిషాల తర్వాత సహజ నీటితో కడగాలి. వేప కావలసినవి: వేప ఆకుల పూర్తి పిడికిలి 1 టీస్పూన్ తేనె ఉపయోగ విధానం: కొన్ని వేప ఆకులను తీసుకొని చాలా మందపాటి పేస్ట్ గా చేసుకోండి.ఈ మందపాటి పాస్టీకి ఒక టీస్పూన్ తేనె వేసి బాగా కలపాలి.ఈ మిశ్రమాన్ని ప్రభావిత చర్మ ప్రాంతానికి అప్లై చేసి 20 నిముషాల పాటు అలాగే ఉంచండి. 20 నిమిషాల తర్వాత సాధారణ నీటితో శుభ్రం చేసుకోండి.టీ ట్రీ ఆయిల్ కావలసినవి: టీ ట్రీ ఆయిల్ 4-5 చుక్కలు 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్ ఉపయోగ విధానం: టీ ట్రీ ఆయిల్ మరియు ఆలివ్ ఆయిల్ రెండింటినీ బాగా కలపండి. ఒక కాటన్ బాల్ తీసుకొని ఈ మిశ్రమంలో ముంచి తెల్లటి మచ్చలతో మీ చర్మానికి పూయండి. 15 నిముషాల పాటు అలాగే ఉంచండి. అలోవెర అలవిరా యొక్క శోథ నిరోధక లక్షణాలు చర్మంపై తెల్లని మచ్చలను తొలగించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కావలసినవి: • 1 అలోవెర ఆకు ఉపయోగ విధానం: తాజా అలవిరా ఆకును కత్తిరించి దాని జెల్ ను తీయండి. మీకు చర్మం మరకలు ఉన్న ప్రదేశానికి తాజా అలవిరాను వర్తించండి. మరియు సుమారు 30 నిమిషాలు అలాగే ఉంచండి. తరువాత సహజ నీటితో శుభ్రం చేసుకోండి. మొత్తం తెల్లని మచ్చలను తగ్గించడానికి కొన్ని రకాల రసాయన మిశ్రమ సారాంశాలు మరియు లోషన్లను ఉపయోగించడం కంటే, ఎటువంటి దుష్ప్రభావాలను నివారించడానికి ఇలాంటి సహజ పద్ధతులను ఉపయోగించడం మంచిది. ఆ విధంగా మీరు మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవచ్చు.



# జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే 10 రకాల కూరగాయలు



జుట్టు సమస్యల విషయానికి వస్తే, జుట్టు రాలడం మరియు జుట్టు పెరుగుదల ఆగిపోవడం చాలా మంది ఎదుర్కొంటున్న సాధారణ సమస్యలలో ఒకటి. మన జుట్టు అందంగా కనబడటానికి సరైన సంరక్షణ మరియు పోషణ అవసరం. మీరు మీ జుట్టుకు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే తర్వాత జుట్టు రాలడం లేదా జుట్టు పల్చబడుతోందని ఫిర్యాదు చేస్తుంటారు. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో, మీరు చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించాలి, అదృష్టవశాత్తూ, మీ జుట్టు సమస్యలను నివారించడానికి మీ వంటగదిలో కొన్ని అద్భుతమైన నివారణలు ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మీ జుట్టును తిరిగి పెరగడానికి మరియు జుట్టును నిగనిగలాడేలా చైతన్యం నింపడానికి సహాయపడతాయి. మేము మీ ఇంట్లో సులభంగా లభించే కూరగాయలు జుట్టు పెరుగుదలను ఏవిధంగా ప్రోత్సహిస్తాయో ఇప్పుడు చూద్దాం... మీ జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన విటమిన్లు మరియు పోషకాలు అవసరం మరియు ఈ కూరగాయలు మీ జుట్టుకు చాలా అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలను అందిస్తాయి, వీటిని జుట్టుకు వాడటం వల్ల ఒత్తైన జుట్టు, పొడవాటి మరియు బలమైన జుట్టును మీరు పొందుతారు ఇప్పుడు ఈ కూరగాయలను పరిశీలించి, జుట్టు పెరుగుదలను పెంచడానికి అవి ఎలా సహాయపడతాయో చూద్దాం... 1. ఆకుకూరలు ఆకుపచ్చ ఆకు కూరలు, ముఖ్యంగా బచ్చలికూర తినడానికి మన తల్లులు మనల్ని ఎలా సపోర్ట్ చేశారో గుర్తుందా?అవును, ఆకుకూరలు ఆరోగ్యానికి గొప్ప ప్రయోజనాలు అందిస్తాయి. బచ్చలికూరలో ఇనుము మరియు మెగ్నీషియం మరియు విటమిన్లు ఎ, సి మరియు డి వంటి ముఖ్యమైన పోషకాల గొప్ప మూలం ి సహాయపడతాయి. ఖనిజాలతో నిండి ఉంటుంది, మరియు దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగించినప్పుడు జుట్టు పెరుగుదలను పెంచడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది . బీట్‌రూట్‌లో ఉండే విటమిన్ సి గొప్ప యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది మరియు ఇది జుట్టు రాలడాన్ని తగ్గించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి తలలో కొల్లాజెన్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుం ద్ట పెరుగుదలను ప్రేరేపిస్తుందని నిరూపించబడింది. 3. గువ మ్మడికాయ గుమ్మడికాయలో ప్రోటీన్లు, విటమిన్లు సి మరియు ఇ ( నిం డి ఉంటాయి మరియు జుట్టు పెంగు ద లను ఉత్తేజపరిచే గొప్ప ఔషధం గా నిరూపి ంచబ డి ంది .

# టీమిండియాకు బిగ్ షాక్.. టెస్టుల్లో నెంబర్ వన్ జట్టుగా ఆస్ట్రేలియా!



టెస్టుల్లో ఆస్ట్రేలియా మళ్లీ నెంబర్ వన్ జట్టుగా అవతరించనుంది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన యాషెస్ తొలి టెస్టులో విజయం సాధించిన ఆసీస్..టీమిండియాను వెనుక్కి నెట్టి నెం1 ర్యాంక్‌ను కైవసం చేసుకోనుంది. టెస్టు ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం భారత్ 121 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉండగా.. ఆసీస్ 116 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది.అయితే ఇంగ్లండ్‌పై విజయం సాధించడంతో ఆసీస్ ఖాతాలో అదనంగా పాయింట్లు వచ్చి చేరున్నాయి. ఈ క్రమంలో భారత్‌ను ఆస్ట్రేలియా అధిగమించే ఛాన్స్ ఉంది. అయితే అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మాత్రం ఇంకా టెస్టు ర్యాంకింగ్స్‌ను అప్‌డేట్ చేయలేదు. ఐసీసీ చివరగా మే3న టెస్టు ర్యాంకింగ్స్‌ను అప్‌డేట్ చేసింది. కాగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో ఆస్ట్రేలియాదే తొలి విజయం. డబ్ల్యూటీసీ 2023-25 పాయింట్ల పట్టికలో ఆసీస్ 12 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఆఖరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. కీలక సమయంలో ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ 44 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. ఉస్మాన్ ఖవాజా (65) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇంగ్లండ్ బౌలర్లలో స్టువర్డ్ 3, ఓలీ రాబిన్సన్ రెండు వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో ఐదు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

# వెస్టిండీస్‌తో టీ20 సిరీస్.. శుబ్‌మన్ గిల్‌కు నో ఛాన్స్! రుతురాజ్ రీ ఎంట్రీ







టీమిండియా వచ్చే నెలలో వెస్టిండీస్ పర్యటనకు వెళ్లనున్న సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ఆతిథ్య విండీస్‌తో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది.ఈ సిరీస్‌లకు భారత జట్టును జూన్ 27న బీసీసీఐ ప్రకటించనుంది. జూలై 12న డొమెనికా వేదికగా జరగనున్న తొలి టెస్టుతో భారత్ టూర్ ప్రారంభం కానుంది.ముఖేష్ కుమార్ అరంగేట్రం..ఇక విండీస్‌తో టెస్టులకు స్టార్ పేసర్లు మహ్మద్ షమీ, సిరాజ్‌కు సెలక్టర్లు విశ్రాంతి ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో బెంగాల్ పేసర్ ముఖేష్ కుమార్ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉంది. అదే విధంగా గత కొన్ని సిరీస్‌లగా జట్టుతో పాటు ఉన్న జయదేవ్ ఉనద్కట్‌కు తుది జట్టులో ఛాన్స్ ఉంది.మరోవైపు బ్యాటింగ్ విభాగంలో పెద్దగా మార్పులు చేయకపోవచ్చు. రోహిత్, విరాట్, పుజారాను విండీస్‌తో టెస్టులకు కొనసాగించాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా వన్డే సిరీస్‌లో కూడా పుజారా మినహా మిగితా ఆటగాళ్లను సెలక?టర్లు ఎంపికచేసే అవకాశం ఉంది. అయితే యువ ఆటగాడు జైశ్వాల్‌కు వన్డే జట్టులో చోటుదక్కే ఛాన్స్ ఉన్నప్పటికీ.. ప్లేయింగ్ ఎలవెన్‌లో మాత్రం చోటు కష్టమనే చెప్పుకోవాలి.గిల్‌కు విశ్రాంతి.. జైశ్వాల్, రింకూ ఎంట్రీ!ఇక ఆఖరిగా జరగనున్న టీ20 సిరీస్‌కు భారత జట్టులో చాలా మార్పులు చోటు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శుబ్‌మన్ గిల్, మహ్మద్ షమీకి విశ్రాంతి ఇవ్వాలి అని సెలక?టర్లు యోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.ఈ క్రమంలో యశస్వీ జైశ్వాల్, రింకూ సింగ్ అరంగేట్రం చేసే అవకాశం ఉండగా.. మరో యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా ఐపీఎల్‌లో అదరగొట్టిన వెటరన్ పేసర్ మొహిత్ శర్మ కూడా పునరాగమనం చేయనున్నట్లు సమాచారం.

# కశ్మీర్ విల్లో బ్యాట్లకు ఫుల్ డిమాండ్.. వన్డే ప్రపంచకప్‌కు తొలిసారి

అక్టోబర్-నవంబర్‌లో భారత్‌లో వన్డే వరల్డ్‌కప్ 2023 జరగనున్న సంగతి తెలిసిందే. 2011 తర్వాత మళ్లీ 12 ఏండ్లకు భారత్ ఆతిథ్యం ఇస్తుండడంతో ఈసారి రోహిత్ సేన కప్ కొడుతుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.కాగా ప్రపంచ కప్ నేపథ్యంలో బీసీసీఐ కూడా పక్కా ప్రణాళికతో ఉంది. భారీగా లాభాలను ఆర్జించాలని చూస్తోంది.వన్డే ప్రపంచ కప్ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌కు కోట్లాది రూపాయల ఆదాయం వచ్చే అవకాశం వచ్చింది. భారత్‌లో జరగనున్న ప్రపంచకప్ లో కాశ్మీర్ విల్లో క్రికెట్ బ్యాట్లను ఎక్కువగా ఉపయోగించాలని బీసీసీఐ అనుకుంటుంది. కాగా క్రికెట్‌లో ఇప్పటికైతే ఇంగ్లీష్ విల్లో , కశ్మీర్ విల్లో బ్యాట్లను వాడుతున్నారు.వీటిలో ఇంగ్లీష్ విల్లో బ్యాట్స్‌కు ఎక్కువగా క్రేజ్ ఉంది. ఆఫ్ఘనిస్థాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, యూఏఈ, శ్రీలంక వంటి దేశాలు.. ఈ ప్రపంచకప్‌లో కాశ్మీర్ విల్లో బ్యాట్లను ఉపయోగించాలని నిర్ణయించుకున్నాయి. వన్డే ప్రపంచకప్ చరిత్రలో కాశ్మీర్ విల్లో బ్యాట్లను ఉపయోగించడం ఇదే తొలిసారి.దీనికి ఒక కారణం ఉంది. ఆస్ట్రేలియాలో జరిగిన టి20 ప్రపంచ కప్(౨20 లో మె?దటిసారిగా కశ్మీర్ విల్లో బ్యాట్ ను ఉపయోగించిన బ్యాటర్.. టి20 ప్రపంచ్ కప్ లో అత్యంత లాంగ్ సిక్స్ కొట్టాడు. దీంతో అప్పటి నుంచి ఈ బ్యాట్లకు డిమాండ్ పెరిగింది.ఇక మరో కారణం ఏంటంటే కాశ్మీర్ విల్లో బ్యాట్లు ఇంగ్లీష్ విల్లో బ్యాట్లతో పోలిస్తే.. చౌకగా ఉంటాయి. అలాగే ఈ బ్యాట్స్ నాణ్యత కూడా బాగా ఉంటుంది. కాశ్మీర్ విల్లో బ్యాట్లు.. రూ.10 వేల నుంచి రూ.20 వేల మధ్య ధర ఉంటుంది. అదే ఇంగ్లీష్ విల్లో బ్యాట్స్ చూసుకుంటే.. రూ.లక్ష వరకూ ఉంటాయి. దీంతో నాణ్యతతో తక్కువ ధరకు వచ్చే.. కశ్మీర్ విల్లో బ్యాట్లపై ఆటగాళ్లు దృష్టి పెడుతున్నారు.బ్యాట్ల తయారీతో కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని బిజ్‌బెహరా, చార్సూ, సేతార్ సంగం, హల్ముల్లా, సంగం, పుజ్‌టెంగ్, మిర్జాపూర్, సేతార్ గ్రామాలు, పంజాబ్‌లోని జలంధర్, ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.





# ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌కు బిగ్ షాక్.. భారీ జరిమానా



యాషెస్ సిరీస్-2023లో ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో రెండు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా సంచలన విజయం సాధించింది.ఆసీస్‌కు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ (73 బంతుల్లో 44 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) అద్భుత ఇన్నింగ్స్‌తో తన జట్టును మరుపురాని విజయాన్ని అందించాడు. అతడితో పాటు ఖ్వాజా కూడా ?కీలక ఇన్నింగ్స్ ఆడాడు.గెలుపు జోష్‌లో ఉన్న ఆసీస్‌కు, ఓటమి బాధలో ఉన్న ఇంగ్లండ్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మాత్రం బిగ్ షాకిచ్చింది. మ్యాచ్‌లో స్లో ఓవర్ రేటు మేయింటన్ చేసినందుకు ఇరు జట్ల ఆటగాళ్ల మ్యాచ్ ఫీజ్‌లో 40 శాతం కొత విధించింది. నిర్ణీత సమయానికి రెండు ఓవర్లు తక్కువగా ఉన్నాయని నిర్ధారించిన మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ ఈ నిర్ణయం తీసుకున్నాడు.ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం, ఆటగాళ్లకు నిర్ణీత సమయంలో బౌలింగ్ చేయడంలో విఫలమైతే.. ప్రతీ ఓవర్‌కు వారి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించబడుతుంది. 2 రెండు ఓవర్లు ఆలస్యమైంది కాబట్టి 40 శాతం జరిమానా విధించారు.అదే విధంగా ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఆర్టికల్ 16.11.2 ప్రకారం.. ప్రతీ ఓవర్ లేటుకు వారి డబ్ల్యూటీసీ పాయింట్లలో ఒక పాయింట్ కొత విధిస్తారు. కాబట్టి ఇప్పుడు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఇరు జట్లు చెరో రెండు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కోల్పోయాయి.

# బంగ్లాదేశ్ చిత్తు.. ఆసియాకప్ విజేతగా భారత్..





ఏసీసీ మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ 2023 ఛాంపియన్స్‌గా భారత జట్టు అవతరించింది. హాంగ్ కాంగ్ వేదికగా జరిగిన ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసిన భారత్..తొట్ట తొలి మహిళల ఎమర్జింగ్ ఆసియా విజేతగా నిలిచింది. 127 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్.. భారత బౌలర్లు చెలరేగడంతో 96 పరుగులకే కుప్పకూలింది.శ్రేయాంక పాటిల్ నాలుగు వికెట్లతో చెలరేగగా.. మన్నత్ కశ్యప్ మూడు, కనిజా రెండు వికెట్లు సాధించారు. బంగ్లా బ్యాటర్లలో నహీదా అక్తర్ 17 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఇక అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమిండియా.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 127 పరుగులు చేసింది.భారత బ్యాటర్లలో విరిందా దినేష్(36), కనినా అహుజా(30) పరుగులతో రాణించారు. బంగ్లా బౌలర్లలో సుల్తానా ఖాటూన్, నహిదా ఖాన్ తలా రెండు వికెట్లు పడగొట్టగా.. రెబియా ఖాన్, సంజిదా చెరో వికెట్ సాధించారు.

# అమెరికాకు మరో బిగ్ షాక్.. నేపాల్ సంచలన విజయం

వన్డే ప్రపంచకప్ క్వాలిఫయింగ్ క్రికెట్ టోర్నీలో(ఎఅఅ అచిఅ 2023)లో నేపాల్ బోణీ కొట్టింది. హరారే వేదికగా యూఎస్ఏ(అమెరికా)తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో నేపాల్ ఘన విజయం సాధించింది.208 పరుగుల లక్ష్యాన్ని కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి 43 ఓవర్లలో ఛేదించింది.నేపాల్ బ్యాటర్లలో భీమ్ షార్కి(77) పరుగులతో అజేయంగా నిలవగా.. కుశాల్ భుర్టెల్(39), దీపేంద్ర సింగ్(39) పరుగులతో రాణించారు. అమెరికా బౌలర్లలో టేలర్, ఎన్ పటేట్, సౌరభ్ తలా వికెట్ సాధించారు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికా.. నేపాల్ బౌలర్లలో నిప్పులు చేరగడంతో 207 పరుగులకే ఆలౌటైంది.యూఎస్ఏ బ్యాటర్లలో షాయన్ జహంగీర్(100 నాటౌట్) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ఇక నేపాల్ బౌలర్లలో కరణ్ 4 వికెట్లతో యూఏస్ఏను దెబ్బతీయగా.. గుల్సాన్ ఝూ మూడు వికెట్లు సాధించాడు. నేపాల్ తమ తదుపరి మ్యాచ్‌లో గురువారం వెస్టిండీస్‌తో తలపడనుండగా.. యూఎస్ఏ నెదర్లాండ్స్‌తో ఆడనుంది.






## సలార్ అసలు ఎమోషన్ ఇదే..



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఆదిపురుష్ థియేటర్స్ లోకి వచ్చేసింది. మిక్సడ్ టాక్ తో ఓ స్థాయిలో ప్రేక్షకులకి రీచ్ అయ్యింది. తెలుగు లో కొంత వరకు ఇంకా ఆడియన్స్ రీచ్ ఉంది. అయితే నార్త్ ఇండియాలో వివాదం తలెత్తడంతో ఆదిపురుష్ వైపు ఆడియన్స్ పెద్దగా చూడటం లేదు. వెయ్యి కోట్లు సాదించే ఛాన్స్ ని దర్శకుడు ఓం రౌత్ మిస్ చేసుకున్నాడు అనే మాట డార్లింగ్ ఫ్యాన్స్ నుంచి వినిపిస్తోన్న మాట.ఇక ఆదిపురుష్ హడావిడి పూర్తికావడం తో ఫ్యాన్స్ ఫోకస్ అంతా సలార్ మీదకి వెళ్ళింది. సెప్టెంబర్ 28న ఈ చిత్రం పాన్ ఇండియా లెవల్ లో రిలీజ్ కానుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా కావడంతో అంచనాలు నెక్ట్ లెవల్ లో ఉన్నాయి. ఆదిపురుష్ ఫలితం నిరాశ పరిచిన సలార్ పక్కా హిట్ అనే మాట వినిపిస్తోంది. దీనికి కారణం ప్రశాంత్ నీల్ సెలక్ట్ చేసుకున్న కంటెంట్ అని టాక్.ఈ సినిమా లో ప్రభాస్ క్యారెక్టర్ చాలా వైల్డ్ గా గ్రేడ్ షేడ్స్ లో ఉంటుందని ఇప్పటికే క్లారిటీ వచ్చింది. కేజీఎఫ్ తరహా లోనే నెగిటివ్ షేడ్స్ నుంచి హీరోయిజం ఎలివేట్ చేస్తున్నారు. అయితే కేజీఎఫ్ సినిమా అంత సక్సెస్ కావడానికి హీరో ఎలివేషన్ ఒక ఎత్తయితే మదర్ సెంటిమెంట్ మరో ఎత్తు. ఈ తల్లి కొడుకుల సెంటిమెంట్ కారణంగా మూవీ ఎమోషనల్ గా కూడా ఆడియన్స్ ని కనెక్ట్ అయ్యింది.ఇప్పుడు సలార్ కోసం ఫ్రెండ్ షిప్ ని స్ట్రాంగ్ ఎమోషనల్ పాయింట్ గా ప్రశాంత్ నీల్ రిప్రజెంట్ చేయనున్నాడంట. గతం లో మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన దళపతి తరహా లోనే సలార్ లో స్నేహితుల ఎపిసోడ్స్ ఉంటాయంట. ఫ్రెండ్ కోసం ఎంత వరకైన వెళ్ళే క్యారెక్టర్ లో ప్రభాస్ కనిపిస్తాడంట. ఫ్రెండ్ షిప్ నేపథ్యం లో మణిరత్నం ఇద్దరు దళపతి సినిమాలు చేయగా రెండు బ్లాక్ బస్టర్ అయ్యాయి.ఇప్పుడు అదే పాయింట్ ని తీసుకొని ప్రశాంత్ నీల్ తనదైన మాఫియా బ్యాక్ డ్రాప్ స్టోరీ స్క్రిన్ ప్లేతో సలార్ చిత్రాన్ని ఆవిష్కరించినట్లు తెలుస్తోంది. ఆగష్టు 15 సందర్భంగా ఈ మూవీ ఫస్ట్ టీజర్ ను ప్రేక్షకుల కి అందించాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది.

## రెడ్ బికినీ లో టెంపర్ లేపిన మధురిమ

మధురిమగా తెలుగు ప్రేక్షకులకి సుపరిచితం అయిన అందాల భామ గుర్తుండే ఉంటుంది. అజయ్ అ ఒక్కడు సినిమా తో టాలీవుడ్ కి పరిచయం ఆయిన ఈ బ్యూటీ తరువాత వంశీ సరదాగా కాసేపు మూవీ తో ప్రేక్షకులకి భాగా కనెక్ట్ అయ్యింది. ఈ బ్యూటీ అసలు పేరు నైరా బెనర్జీ బెంగాలీ కి చెందిన ఈ బ్యూటీ మధురిమ బెనర్జీ పేరు తో సౌత్ ప్రేక్షకులకి చేరువ అయ్యింది.తెలుగు లో హీరోయిన్ గా కొన్ని సినిమాలకే పరిమితం అయిన ఈ అమ్మడు టెంపర్ మూవీలో కీలక పాత్రలో కనిపించింది. చివరిగా టాలీవుడ్ లో బెస్ట్ యాక్టర్ అనే సినిమా లో కనిపించింది. తరువాత తెలుగు హిందీ లో అవకాశాలు పెరగడంతో బాలీవుడ్ లో ఈ బ్యూటీ ఎక్కువ ఫోకస్ పెట్టింది. అక్కడ వన్ నైట్ స్టాండ్ మూవీ తో డెబ్యూ ఇచ్చింది.తరువాత అజార్ మూవీ లో ఓ కీలక పాత్రలో కనిపించి మెప్పించింది. అలాగే కన్నడం లో చివరిగా టైగర్ అనే మూవీ చేసింది. ఇక వెండితెర పై హీరోయిన్ గా ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో ఈ అమ్మడు బుల్లితెరకి షిఫ్ట్ అయ్యి సీరియల్స్ చేసుకుంటుంది. ప్రస్తుతం పిసాచిని అనే సీరియల్ లో లీడ్ లో ఈ బ్యూటీ నటిస్తోంది. బాలీవుడ్ లోకి అడుగు పెట్టిన తర్వాత ఈ బ్యూటీ తన లోని ఒరిజినల్ గ్లామర్ క్వీన్ ని బయటకి తీసుకొచ్చింది.ఇన్ స్టాగ్రామ్ లో మిగిలిన బాలీవుడ్ హీరోయిన్స్ తరహా లోనే తన లోని హాట్ యాంగిల్ ని బయట పెట్టడం మొదలు పెట్టింది. అందులో భాగంగా మొదటిసారి ఏకంగా బికినీ లోనే హాట్ హాట్ అందాలతో అదిరిపోయే భంగిమలతో ఫోటోలకి ఫోజులు ఇచ్చింది. ఈ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియా లో వైరల్ అవుతున్నాయి.స్విమ్మింగ్ పూల్ పక్కనే రెడ్ కలర్ బికినీ ధరించిన మధురిమ అలియాస్ నైరా బెనర్జీ సోకుల జాతరకి కుర్రకారు ఫిదా అయిపోతున్నారు. ఇన్ని అందాల నిధులని దాచుకొని అంత అయిపోయాక చూపిస్తే ప్రయోజనం ఏంటని నెటిజన్లు నుంచి కామెంట్స్ వినిపిస్తున్నాయి. కెరియర్ ఆరంభంలోనే గ్లామర్ పాత్రలకి సై అంటే కచ్చితంగా స్టార్ హీరోయిన్ అయ్యే ఫీచర్స్ ఈ బ్యూటీకి ఉన్నాయంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# ఓంరౌత్ ని ప్రభాస్ ముందే హెచ్చరించినా కానీ!



ఆదిపురుష్ విషయంలో ఓంరౌత్ తప్పిదాల గురించి దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. సాంప్రదాయవాదుల పండితపామరులు సామాన్య ప్రజలు కూడా ఈ సినిమాని విమర్శిస్తున్నారు. తాము ఊహించినది వేరు. పెద్ద తెరపై కనిపించింది వేరు! దీనిని చాలామంది డైజెస్ట్ చేసుకోలేక విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ముఖ్యంగా దర్శకుడు ఓంరౌత్ కి పీడకలల్ని మిగిల్చేలా అతడిని వెంబడిస్తూ మీమ్ లతో చెలరేగుతున్నారు యువతరం. అయితే ఇలాంటి తప్పిదమేదో జరుగుతోందని ప్రభాస్ చాలా ముందే ఊహించి తాను సరికాదని ఓంరౌత్ ని వారించాడా? అంటే అవుననే ఈ త్రోబ్యాక్ వీడియో చెబుతోంది.ఇతర సినిమాల విషయంలో తప్పు జరగడం వేరు. రామాయణం కథతో తీస్తున్న ఈ సినిమా విషయంలో తప్పు జరగడం వేరు. ఇది సరికాదని ఓంరౌత్ ని ప్రభాస్ వారించినట్టు ఈ వీడియోలో వెల్లడైంది. నాలుగు రోజుల షూటింగ్ అనంతరం తాను జరుగుతున్న తప్పును గ్రహించానని కూడా ప్రభాస్ అనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇకపోతే నేనున్నాను.. ఎలాంటి తప్పు జరగదు! అంటూ ఓంరౌత్ ప్రాజెక్ట్ ని ముందుకు సాగించాడు.ఎన్ని విమర్శలు ఎదురైనా ఆదిపురుష్ ఇప్పటికే 370కోట్లు వసూలు చేసింది. కానీ సోమ-మంగళవారాలు కలెక్షన్లు దారుణంగా పడిపోయాయి. ఉత్తరాదిన పూర్తి డివైడ్ టాక్ పెద్ద దెబ్బ కొట్టింది. ఆదిపురుష్ బాక్సాఫీస్ డే 5 వసూళ్లు రూ.10.8 కోట్లు. భారతదేశంలోని అన్ని భాషల్లో కలెక్షన్లు దాదాపు రూ.10 కోట్ల నికర స్థాయికి తగ్గడంతో మంగళవారం డౌన్ ఫాలో కొనసాగింది. సినిమాకు వ్యతిరేకంగా వచ్చిన నెగిటివ్ మౌత్ టాక్ కారణంగానే జనం తక్కువ సంఖ్యలో థియేటర్లకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆదిపురుష్ డైలాగ్స్ పై విమర్శలు కూడా నెగెటివ్ ఫలితానికి కారణమైంది.ఒక నివేదిక ప్రకారం.. ఈ చిత్రం మంగళవారం భారతదేశంలోని అన్ని భాషలలో కేవలం రూ.10.80 కోట్లను నమోదు చేసింది. దేశీయ బాక్సాఫీస్ వద్ద వారాంతంలో రూ.220 కోట్ల తర్వాత ఈ చిత్రం సోమవారం కేవలం రూ.20 కోట్లు మాత్రమే వసూలు చేసింది. సోమవారం వరకు ౧-సిరీస్ ప్రకారం.... ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.375 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇప్పుడు మంగళవారం సంఖ్యలు ఫ్రీఫాల్ ను సూచిస్తున్నాయి. ఆదిపురుష్ టికెట్ విండో 65 శాతం తగ్గుదలని సూచించిందని డిస్ట్రిబ్యూటర్-ఎగ్జిబిటర్ అక్షయ్ రాఠీ ఆదివారం ఖుఎ ఇంటర్వ్యూలో తెలిపారు. ప్రేక్షకుడికి సినిమా చూడాలని ఉన్నా మౌత్ టాక్ బాగోకపోవడం దౌర్భాగ్యం అని 65 నుంచి 70 శాతం డ్రాప్ అయ్యిందని అన్నారు.రామాయణం (టీవీ షో) నటులు అరుణ్ గోవిల్- సునీల్ లహ్రీ- దీపికా చిక్లియా నుండి మహాభారతం ముఖేష్ ఖన్నా వరకు అందరూ ఆదిపురుష్ చిత్రాన్ని విమర్శించారు. ఇదిలావుండగా ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ (ఏఐసీడబ్ల్యూఏ) అనే వాణిజ్య సంస్థ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తూ ఆదిపురు నిషేధింష్ ని నిషేధించాలని డిమాండ్ చేసింది. ఈ చిత్రాన్ని శ్రీరాముడు రామాయణంపై మా విశ్వాసానికి పూర్తి వినాశనం.. అని అసోసియేషన్ పేర్కొంది. ప్రభు శ్రీ రామ్ భారతదేశంలోని ప్రతి ఒక్కరికి దేవుడు. ఏ మత విశ్వాసం నుండి వచ్చినా ఈ చిత్రం లార్డ్ రామ్ - రావణుని కథను తెరపైకి తెచ్చింది. ఇది వీడియో గేమ్ పాత్రలా కనిపిస్తుంది. దేశంలోని ప్రతి భారతీయుడిని బాధించే డైలాగులు రాసారు అంటూ సదరు అసోసియేషన్ మండిపడింది.

## రష్మిక బిగ్ మూవీ.. ఓ పనైపోయింది





టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన ఈ మధ్య హిందీ లో వరుస ఆకాశాలు అందుకుంటూ స్పీడ్ పెంచుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్ లో రెండు సినిమాలు కంప్లీట్ చేసిన ఈ బ్యూటీ రణబీర్ కపూర్ కి జోడీ గా యానిమల్ లో ప్రస్తుతం నటిస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని టి-సిరీస్ నిర్మిస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.తాజాగా రష్మిక యానిమల్ షూటింగ్ కి సంబంధించి తన లాస్ట్ డేని కంప్లీట్ చేసింది. ఈ విషయాన్ని ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలు షేర్ చేసుకొని పంచుకుంది. రణబీర్ కపూర్ సందీప్ రెడ్డి వంగా తో పాటు మొత్తం యానిమల్ టీమ్ తో కలిసి దిగిన ఫోటోలని రష్మిక పంచుకున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. యానిమల్ షూటింగ్ లో నైట్ షూటింగ్ తో నా లాస్ట్ డే కంప్లీట్ చేసినట్లు రష్మిక మందన అందు లో రాసుకొచ్చింది.తనకి సంబందించిన సీక్వెన్స్ అన్ని పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 50 రోజుల షూటింగ్ షెడ్యూల్ ని ఫినిష్ చేసుకొని ఆమె యానిమల్ టీమ్ కి సెండాఫ్ చెప్పేసి హైదరాబాద్ తిరిగి వస్తోంది. ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ చేస్తోన్న పుష్ప 2 మూవీ షూటింగ్ లో ఆమె జాయిన్ కానుంది. ఈ సినిమాకి సంబందించిన బన్నీ రష్మిక మధ్య కీలక ఎపిసోడ్స్ షూటింగ్ చేయడానికి సుకుమార్ ప్లాన్ చేస్తున్నారు.ఇక యానిమల్ సినిమాకి ప్యాకప్ చెప్పిన సందర్భంగా ఫోటోలు పంచుకోవడం తో ఆసక్తికరంగా ఆమె పోస్ట్ కూడా పెట్టారు. ఇప్పటి వరకు యానిమల్ మూవీ కోసం 50 రోజుల షూటింగ్ చేశాను. ఈ రోజుతో నా పార్ట్ అంతా కంప్లీట్ అయ్యింది. యానిమల్ టీమ్ ని వదిలేస్తూ ఉంటే చాలా లోన్లీగా ఫీల్ అవుతున్నా. ఇన్ని రోజులు చాలా ఇష్టంగా వారి తో కలిసి పని చేశాను.టీమ్ అంతా నన్ను అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. అందరికి నా గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. సందీప్ రెడ్డి వంగా గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అతని మేకింగ్ విజన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. చాలా నిబద్ధతతో పని చేస్తారు. నటులకి కావాల్సినంత స్వేచ్ఛ ఇస్తారు. కచ్చితంగా యానిమల్ లో నా పాత్ర మీ అందరికి నచ్చుతుంది అంటూ రష్మిక రాసుకొచ్చారు. ఈ ఫోటోలు పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది.

# రుహాని పాప.. ఇంత హాటా!



చిలసౌ సినిమా తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టిన అందాల భామ రుహాని శర్మ ని అంత ఈజీ గా ఎవరు మరిచిపోరు. మొదటి చిత్రం తోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. తరువాత హిట్ మూవీ లో విశ్వక్ సేన్ కి జోడీ గా ఈ అమ్మడు నటించింది. ఈ మూవీ కూడా సక్సెస్ అయ్యింది. నెక్ట్ అవసరాల శ్రీనివాస్ తో నూటొక్క జిల్లాల అందగాడు మూవీ చేసింది. ఈ చిత్రం ఆశించిన సక్సెస్ అందుకోలేదు.సినిమా లో నటిగా మంచి ప్రశంసలు అందుకున్న ఈ బ్యూటీ ఇన్ స్టాగ్రామ్ లో అప్పుడప్పుడు తనలో కూడా గ్లామర్ బ్యూటీ ఉందని బయట పెడుతూ ఉంటుంది. కరెక్ట్ గా యూజ్ చేసుకుంటే గ్లామర్ హీరోయిన్ పాత్రల కి కూడా తాను పెర్ఫెక్ట్ గా సెట్ అవుతానని హిట్స్ ఇస్తూ ఉంటుంది. తనని తాను షోకేస్ చేసుకోవడానికి ఇన్ స్టాగ్రామ్ ఈబ్యూటీకి ప్లాట్ ఫామ్ గా మారింది.రెగ్యులర్ గా హాట్ అవతార్ లో ఫోటోల ని షేర్ చేసుకుంటూ అలెర్ట్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు షర్ట్ జీన్ ప్యాంట్ వేసుకొని ఫోటోలకి ఫోజులు ఇచ్చింది. అయితే ఇందులో షర్ట్ బటన్స్ అన్ని తీసేసి రెడ్ కలర్ బ్లౌజ్ తో ఎద అందాలు నిండుగా ఆరబోస్తూ కుర్రాళ్ళని టెంప్ట్ చేస్తోంది. చూపుల తో వలపుల బాణాలు విసురుతూ హీట్ పెంచుతోంది. ఈ ఫోటో ఇప్పుడు ఇన్ స్టాగ్రామ్ లో వైరల్ గా మారింది. స్థాయి లో హాట్ హాట్ సోకుల తో అందాల ప్రదర్శన చేస్తూ ఉంటే కచ్చితంగా దర్శకులు పిలిచి మరీ అవకాశం ఇవ్వడ ఖాయం అనే మాట వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ లీడ్ రోల్ లో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ జోనర్ లో హెర్ అనే మూవీ చేస్తోంది. ఇందులో ఆమె పోలీస్ ఆఫీసర్ గా నటిస్తోంది. దాంతో పాటు శైలేష్ కొలను దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్ హీరో గా తెరకెక్కుతోన్న సైంధవ్ మూవీలో కీలక పాత్ర చేస్తోంది.ఈ సినిమా లో శ్రద్ధా శ్రీనాథ్ తో పాటు రుహాని శర్మ ఒక హీరోయిన్ గా స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. హిందీ లో ఆగ్రా అనే మూవీ తో ఎంట్రీ ఇస్తోంది. ఈ సినిమా పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. దీంతో పాటుగా వెబ్ సిరీస్ లు చేయడానికి ఆసక్తి చూపిస్తోంది. చివరిగా మీట్ క్యూట్ వెబ్ సిరీస్ లో రుహాని శర్మ నటించింది.

## అభివృద్ధి పనులు పూర్తి చేయండి:-- కమిషనర్



నంద్యాల మా ప్రతినిధి జూన్ 21 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో 28 వార్డు విజయ పూరి కాలనీ. శ్యామ్ నగర్. బర్మశాల. అలినగర్ యందు బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి పర్యవేక్షించారు. శానిటేషన్ పనులను. డ్రైనేజీ పనులను పరిశీలించారు. అవసరమైన చోట నూతన కల్వర్టులను నిర్మించి . మిగిలిన పనులను వేగవంతం చేసి, త్వరగా అందుబాటు లోకి తేవాలని మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి అధికారులను ఆదేశం చారు. అలాగే అంగన్వాడీ కి సంబంధించిన భవనాన్ని ఆయన పరిశీలించారు. పనులను వేగంగా పూర్తిచేయాలని సూచించారు.. పరిసరాలను మరింత పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కమిషనర్ వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి. ఎమ్ ఈఈ రమణ మూర్తి. మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. శానిటేషన్ మేస్త్రీలు. సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డిసిసి సెక్రెటరీగా నియమితులైన రియాజ్ ఉద్దీన్ కి కోడుమూరు కాంగ్రెస్ కమిటీ ఘన సన్మానం.



కర్నూల్ ప్రతినిధి జూన్ 21 విభారే న్యూస్ కోడుమూరు నియోజకవర్గం కర్నూల్ రూరల్ మండలంలోని గారిగోపురం గ్రామంలో ఏర్పాటుచేసిన రియాజుద్దీన్ సన్మాన కార్యక్రమం కి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కోడుమూరు ఇంచార్జ్ దామోదరం రాధాకృష్ణమూర్తి హాజరై కోడుమూరు కాంగ్రెస్ కమిటీ తరపున సన్మానించారు. ఈ సందర్భంగా దామోదరం రాధాకృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ, క్షేత్రస్థాయిలో పనిచేయాలని అదేవిధంగా రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయుటకు ప్రతి కార్యకర్త కంకణబద్ధులై క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా రియాజుద్దీన్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో డీసీసీ పదవి వచ్చే విధంగా కృషి చేసిన దామోదరం రాధాకృష్ణమూర్తి గారికి కృతజ్ఞతలు చెప్పుతూ నమ్మకంతో పనిచేస్తానని మరి ముఖ్యంగా మైనార్టీ సోదరులందరినీ ఐక్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు వసి భాష మరియు కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## చిన్న కందుకూరులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్12 విభారె న్యూస్:-ఆళ్లగడ్డ మండలం చిన్న కందుకూరులో గ్రామ సచివాలయంలో సెక్రటరీ జగదీశ్వర్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేయడం జరిగింది.జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రపంచానికి యోగాను నేర్పింది మన పూర్వీకులే మనిషి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రధాన ప్రక్రియలో యోగా ఒకటి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎం మస్తాన్ ఒఔఒ,మహిళా పోలీస్,ఆం, పాల్గొన్నారు.



# యోగాతో దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ

**---వెంకట దాస్ అసిస్టెంట్ కమిషనర్**



నంద్యాల మా ప్రతినిధి జూన్ 21 విభారె న్యూస్ :- యోగాతో దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణ చేయ వచ్చు అని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు భరత మాత గుడి దగ్గర యోగా చైతన్య కేంద్ర నందు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ మనస్సు, శరీరముల మధ్య సంయమమును కలుగజేయడమే యోగా అని . ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల శారీరక, మానసిక సామర్థ్యం పెరుగుతుందన్నారు . దీనివలన శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. అంతేకాక వ్యాధులనుండి బయటపడటానికి సహాయపడుతుందని . ఆధునిక జీవనశైలి వలన ప్రతి ఒక్కరు కూర్చొని చేసే పనులు అధికంగా చేయడం వల్ల నడుము నొప్పి, మెడ నొపి, దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువగా రావడం జరుగుతుందన్నారు . నిరంతరం యోగ చేయడం వలన ఈ వ్యాధుల నుండి ఉపశమనం పొందవచ్చు. కాబ్బటి ప్రతి ఒక్కరు, ప్రతి కుటుంబం యోగ చేయడం వలన శారీరక, మానసిక ఒత్తుడుల నుండి బయటపడి సమతుల్యమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకొనచ్చున్నారు. ఈ కార్యక్రమంనకు అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ , నంద్యాల మెడికల్ కాలేజ ప్రిన్సిపాల్ పీ ఆర్ . స్వర్ణలత , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనంద కుమాల్ ,. డాక్టర్ జి. యశోధర , ఎమ్ ఎన్ వి రాజు , యునాని వైద్యులు డాక్టర్ . షమేమున్నిసా , ఆయుష్ అసోసియేట్ కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి , బనగానపల్లె మెరికల్ ఆఫీసర్ డాక్టర్ . రహమాన్ ,డాక్టర్ . భాగ్యలక్ష్మిణ యోగ చైతన్య సంస్థ కార్యదర్శి .జి . దామోదరకుమార్ రెడ్డి. , వైస్ ప్రెసిడెంట్ భవనా శ్రీనివాస , ప్రిన్సిపాల్ . లక్ష్మిదేవి , ప్రెస్ ప్రైసిడెంట్ మాఘం వెంకటేశ్వర్లు , యోగ టీచర్స్ జగన్మోహన్ రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, ఆయుష్ విభాగం వైద్యులు, సిబ్బంది, సంస్థ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయి కి జరిమానా, జైలు శిక్ష



కర్నూల్ జూన్ 21విభారె న్యూస్మద్యానికి బానిసై తాగేందుకు డబ్బు ఇవ్వలేదని భార్యను హత్య చేసిన వ్యక్తికి ఆదోని రెండో అదనపు కోర్టు జడ్జ్ జయసుధ రూ1000 జరిమానా, జీవిత ఖైదీ విధించినట్లు జిల్లా పోలీస్ అధికారులు మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి చిప్పగిరి మండలం డేగల హల్ గ్రామానికి చెందిన దయ్యాల వెంకటస్వామి ఏ పని చేయక మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరిగేవాడని, భార్య హైమావతి తో తరచూ గొడవపడేవాడు. 20 21 జూన్ 3 తేదీ తెల్లవారుజామున నిద్రిస్తున్న భార్య హైమావతి (32) పై రోకలి తో దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న హైమావతి తండ్రి బోయ లాలప్ప అల్లుని పై చిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. చిప్పగిరి ఎస్సై మల్లికార్జున నిందుతునీ జూన్ 10 న అరెస్ట్ చేయడం జరిగింది. ముద్దాయి పై నేరం నిరూపణ కావడంతో రూ 1000 జరిమానా, జీవిత ఖైదు పడినట్లు జిల్లా పోలీస్ అధికారులు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ కేసును పటిష్టంగా విచారణ చేసి సాక్షాలను కోర్టుకు అందజేసిన చెప్పగలి ఎస్సై మల్లికార్జున ను, కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ ను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ అభినందించారు.

# వీధి కుక్కల నుండి పట్టణ ప్రజలను కాపాడాలి



నంద్యాల మా ప్రతినిధి జూన్ 21 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణములో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చిన్నపిల్లలను విచక్షణారహితంగా కరుస్తున్నాయని వాటిని అరికట్టాలని బుధవారం నాడు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు ఉన్నారు . వారు మాట్లాడుతూ గతంలో నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్ వైయస్సార్ నగర్ నడిగడ్డ ముల్లాన్ పేట హరిజనవాడ చాంద్ బాడ విసి కాలనీలలో వీధి కుక్కలు చిన్నపిల్లలను దారుణంగా కరవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టణంలో వీధి కుక్కలను కట్టడి చేయాలని కోరారు.

# మనిషి మానసిక శారీరక ప్రశాంతతకు ఆరోగ్యానికి యోగా

**జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి**



నంద్యాల మా ప్రతినిధి జూన్ 21 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీసు కార్యాలయంలో జూన్ 21 న యోగా దినోత్సవం సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకట రాముడు , అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆద్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహిచారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.వెంకట రాముడు , అడిషనల్ ఎస్పీ చంద్రబాబు , డిఎస్పి రంగముని , అల్లా ఉద్దీన్ సిబ్బందికి యోగా గురించి వివరిస్తూ వివిద యోగా ఆసనాలు చేపిస్తూ వాటివలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు.ఈ సందర్బంగా నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన అద్బుతాల్లో యోగా ఒకటి. మనిషి మానసిక,శారీరక ప్రశాంతతకు,ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుంది. కాబట్టే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు యోగాను ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటిస్తున్నాయి. శారీరక, మానసిక వ్యాధులను నయం చేసుకోవచ్చుని.. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని, మన మనస్సును, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే ప్రక్రియ సాధనయే యోగా. యోగా అనేది మారుతున్న మనస్సు యొక్క స్థితిని నిశ్చలంగా ఉంచడం పతంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన అపురూపమైన వైద్యకానుక యోగా అని తెలిపింది.ప్రతిరోజూ మీ దైనందిన జీవితంలో యోగను అలవర్చుకొని ఆరోగ్యవంతులై ఉండాలని సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అంతేకాక ప్రతి రోజు యోగాతో పాటు వ్యాయామాలు చేస్తూ ఆరోగ్యంగా ఉంటూ మీకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని నంద్యాల జిల్లా ఎస్పీ గారు సిబ్బందికి తెలియజేశారు.

# ఓపెన్ స్కూల్ విద్యార్థులకు పరిక్ష తేదీలు ఖరారు

నంద్యాల మా ప్రతినిధి జూన్ 21 విభారె న్యూస్ :-పదవతరగతి ఇంటర్మీడి యట్ పరీక్షలు, జూన్/జూలై – 2023 నంద్యాల జిల్లాలో ఓపెన్ స్కూల్ పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు జూన్ 26 నుండి జూలై 04వ తేదీ వరకు ఉదయం 9:00 గంటల నుండి 12:00 గంటల వరకు 6 పరీక్ష కేంద్రాలలో జరుగుతాయని, అదేవిదంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జూలై 05 నుండి 07వ తేదీ వరకు ఒక పరీక్ష కేంద్రములో ఉదయం మరియు మధ్యాహ్నం రెండుపూటల నిర్వహించడం. జరుగుతుందని బుధవారం నాడు నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు . నంద్యాల జిల్లాలో 669 మంది పదో తరగతి పరీక్షలకు, 949 మంది ఇంటర్మీడియట్ పరీక్షలకు మరియు 48 మంది ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారని. ఈ పరీక్షలకు ఎక్షమ్ ఫీజు చెల్లించిన అభ్యర్థులకు హాల్ టికెట్స్ వెబ్సైటు నందు అందుబాటులో ఉన్నాయని తెలియజేసారు.కావున అభ్యర్థులు అందరు ఈ విషయాన్నీ గమనించి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకొని సంబంధిత స్టడీ సెంటర్ నందు సంతకం చేసుకొని పరీక్షలకు హాజరు కావలసిందిగా జిల్లా విద్యాశాఖాధికారి, కోరారు .

## అక్రమ మద్యం పట్టివేత ముగ్గురు నిందితులు అరెస్ట్



ఎమ్మిగనూరు టౌన్, జూన్ 21 విబారే న్యూస్ కర్ణాటక మధ్యాహ్నం అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సబ్ సిఐ జయ రామ నాయుడు తెలిపారు ఎమ్మిగనూరు ఎస్ ఈ బి పోలీసులు, కర్నూల్ డి టి ఎఫ్ వారితో కలిసి మంత్రాలయం మండలం మాధవరం తాండ క్రాస్ వద్ద వాహనములు తనిఖీ చేస్తుండగా కోసిగి మండలానికి చెందిన మా మాధవరం నరసింహుడు, కొలిమి గోవిందు, తలారి గోవిందులు రెండు ద్వి చక్ర వాహనాలపై కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డారు వారి నుండి తొమ్మిది మద్యం బాటిళ్లు, 864 వర్జినల్ ఛాయిస్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. వీటి విలువ రూ 60000 ఉంటుందన్నారు దాడులలో ఎస్ ఈ బి సీఐ రాజశేఖర్ గౌడ్ ఎస్సై సోమశేఖర రావు సిబ్బంది పాల్గొన్నారు.వీరిని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ అభినందించినట్లు తెలిపారు.

## వర్షాకాల సన్నద్ధత (ఖరీఫ్ సీజన్)కార్యక్రమం



ఆళ్ళగడ్డ తాలూకా రుద్రవరం ప్రతినిధి జూన్ 21విభారె న్యూస్:-రుద్రవరం మండలం కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో వర్షకాల సన్నద్ధత కార్యక్రమంనిర్వహించారు.. సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ధనలక్ష్మి పాల్గొని భూసారా పరిక్షల ఆధారిత ఎరువుల వినియోగం వల్ల దాదాపుగా ఎకరాకు ఐదు వేల వరకు ఖర్చు తగ్గించగలమణి తెలిపారు. ఈ తక్కువ వర్షభావ పరిస్థితిలొ తక్కువ కాల పరిమితి వుండే చిరుధాన్యల సాగు వల్ల తక్కువ ఖర్చు తో అధిక మరియు ఆరోగ్యవంతమైన దిగుబదులను పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ కృష్ణ. కేవీకే శాస్త్రవేత్తలు, సుధాకర్, రవి గౌడ్, లక్ష్మి ప్రియ, మరియు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ బాలస్వామి,ంఖఓ, కల్పలత, ంఋా రాజు ఆర్ బి కె సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## పీఈటి పుల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం...



ఆత్మకూరు ప్రతినిధి జూన్ 21 విభారే న్యూస్ఆత్మకూరు న్యూస్ :- యోగ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక సుజుకి షోరూంలో యోగా కార్యక్రమాన్ని పీఈటి పుల్లయ్య నిర్వహించారు. యోగా సాధన చేయడం విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు ఆరోగ్యం. ఒత్తిడి తగ్గడం. క్రమం తప్పకుండా రోజు యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత ఉత్సాహం పెరుగుతాయి. వీటితోపాటు విద్యార్థుల అవయవాలు రక్త ప్రసరణ చాలా బాగా పనిచేస్తుంది. అందువల్ల ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగా చేయాలని ఆత్మకూర్ పీఈటి పుల్లయ్య యోగ కార్యక్రమాన్ని ఆత్మకూరు సుజుకి షోరూంలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు మరియు యోగ షోరూం అధినేత షాకీర్ పాల్గొన్నారు..

### ఆపదలో వున్న మహిళకు రక్తదానం చేసిన ప్రిన్సిపల్



ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్ 21 విభారె న్యూస్ :-ఆళ్ళగడ్డలోని వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్ లో బుధవారం శస్త్ర చికిత్స కోసం ఒక రోగికి ః+లవ రక్తం అవనరవ్మైంది. వివేకానంద విశ్వమానవ సేవా సమితి వారిని సంప్రదించగా ప్రజ్ఞ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి వెంటనే రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**